అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 254 | 26-10-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం



- ఆర్‌టిఏ అధికారుల విస్తృత దాడులు
- ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు

కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు.

2 లో..

## చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ

పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు



2 లో..

## ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్
- ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు

2 లో..




తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు.




## అమరులకు..ఉద్యమకారులకు తీరని అన్యాయం

- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- వారిని ఆదుకోవడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమ కారుల కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు.

వార్త 2లో

## పట్టణాల అభివృద్ధికి

# రేవంత్ సర్కార్ భారీగా నిధులు

- మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్
- నిధుల కేటాయింపులో ప్రాధాన్యత
- పట్టణాల్లో రోడ్ల నిర్మాణం
- డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల
- పార్కులు, కల్వర్టుల నిర్మాణం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. పట్టణాల అభివృద్ధికి రేవంత్ సర్కార్ భారీగా నిధులు కేటాయించింది. పట్టణాభివృద్ధికి ప్రోత్సా హం ఇచ్చే విధంగా ప్రభుత్వం ఏకంగా రూ. 2,780 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధు లతో పట్టణాలు, నగరాల్లో పౌర మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా 2,432 అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. యూఐడీఎఫ్ నగరాభివృద్ధి నిధుల నుంచి ఈ ఆర్థిక సాయం మున్సిపాలిటీలకు అందనుంది.

### విజన్ 2027

తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌కు బయట ఉన్న పట్టణాలు, గ్రోత్ హబ్‌లుగా మార్చడానికి ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రాంతాల్లో వేగవంతమైన పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని పనులను చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఆలస్యం లేకుండా టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని సీఎం ఆదేశించారు.







వార్త 2లో

## కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

- జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి
- లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు
- పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



2 లో..

## హైదరాబాద్‌లో మారిన వాతావరణం

పలుచోట్ల దంచికొట్టిన వర్షంతో జలమయం

భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం కాస్త ఎండగా ఉన్నా, అంతలోనే ఆకాశం మేఘావృతం కావడంతో ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది.

## చాదర్‌ఘాట్‌లో స్నాచింగ్

డిసిపిపై దాడికి దిగిన స్నాచర్

కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ మహానగరంలో తాజాగా కాల్పుల కలకలం చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న ఓ దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనలో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగ కత్తితో దాడికి యత్నించగా.. డీసీపీ స్వయంగా కాల్పులు జరిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకోవడానికి డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ సమయంలో ఆ దొంగ డీసీపీ చైతన్యపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ తోపులాటలో డీసీపీ గన్‌మ్యాన్ కిందపడటంతో, డీసీపీ చైతన్య వెంటనే గన్‌మ్యాన్ వద్ద ఉన్న ఆయుధాన్ని తీసుకొని సెల్‌ఫోన్ స్నాచర్‌పై కాల్పులు జరిపారు. డీసీపీ చైతన్య ఆ దొంగపై రెండు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు కావడంతో వెంటనే అతడిని నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనలో డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ ప్రచారం

సొంత పత్రిక, ఛానల్‌లో విచ్చలవిడి ప్రసారాలు

ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నామినేషన్ల ప్రక్రియ ముగియగా.. ఇప్పుడు ప్రచార పర్వం ఊపందుకుంది. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. అయితే, బీఆర్ఎస్ ప్రచారం పర్వంపై కాంగ్రెస్ ఈసీని ఆశ్రయించింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఈసీకి ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలోనే టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వీ. కర్ణన్‌ను కలిశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిబంధనలకు విరుద్ధగా బీఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రిక, మీడియాలో విచ్చలవిడిగా ప్రసారాలు చేస్తోందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామా రామ్మోహన్ రెడ్డి.. నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రికల్లో విచ్చలవిడిగా ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తూ ఇవన్నీ కూడా బీఆర్ఎస్ అభ్యర్థి ఖర్చుల కింద పరిగణించాలని ఫిర్యాదు చేశామన్నారు. మరే ఇతర పార్టీలకు సంభందించిన వార్తా కథనాలను బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ప్రసార సాధనాల్లో ప్రచురించటం లేదన్నారు. కనీసం మీడియా విలువలను ఏమాత్రం పాటించకుండా నిస్సిగ్గుగా ఆ పత్రికలు వ్యవహరించటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.



2 లో..

## కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు
బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..అంతలోనే ప్రమాదం
వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

# అమరులకు.. ఉద్యమకారులకు తీరని అన్యాయం





**గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు**

**వారిని ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం**

**అంతర్గతంగా తాను కొట్లాడినా న్యాయం జరగలేదు**

**జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం**

హైదరాబాద్,

: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమ కారుల కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు. కాగా, కవిత శనివారం నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమం నిర్వహించనున్నారు. వరుసగా 4 నెలలపాటు ప్రజలతో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. నిజామాబాద్ నుంచి జనంబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీని పెట్టేందుకు కూడా సిద్ధమని కవిత ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కవిత శనివారం 'జాగృతి జనం బాట' పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభించారు. ఈ యాత్రకు ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, అనంతరం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరిస్తూ, వారికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది ప్రాణ త్యాగం చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కుటుంబాలకు అనుకున్నంత మేర న్యాయం చేయలేకపోయామని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 500 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వగలిగాం. ఉద్యమకారులకు కొన్నిచోట్ల రాజకీయంగా నామమాత్రపు పదవులు దక్కాయి కానీ, వారికి జరగాల్సినంత న్యాయం జరగలేదు. ఎంపిగా ఉన్నప్పుడు పార్టీ అంతర్గత వేదికలపై ఈ విషయం ప్రస్తావించినా, వారి కోసం గట్టిగా కొట్లాడలేకపోయాను. అందుకే ఇప్పుడు బహిరంగంగా క్షమాపణ చెబుతున్నానని కవిత అన్నారు. అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోతే రాబోయే ప్రభుత్వంతోనైనా ఇప్పించి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా తాను 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నానని? సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కే వరకు తన పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. ' తెలంగాణ తల్లి విగ్రహం చేతిలోంచి బతుకమ్మను తీసేశారు. తిరిగి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను పెట్టే వరకు పోరాడదాం ' అని పిలుపునిచ్చారు. పాత మనస్పర్థలను పక్కనపెట్టి జాగృతి మాజీ సభ్యులందరూ తిరిగి కలిసి రావాలని, సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పోరాడాలని కవిత పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బుద్ధి వస్తుంది

**జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర సాగాలి**

**లేదంటే అదే నిర్లక్ష్యంతో పాలన సాగిస్తారు**

**పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. రాష్ట్రంలో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని చెప్పారు. మోసాన్ని మోసంతోనే జయించాలని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్ బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు తోట మహేష్ ముదిరాజ్, తన అనుచరులతో కలిసి శనివారం తెలంగాణ భవన్‌లో



బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్‌తో పాటు ఆయన అనుచరులకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంమీడియాతో కేటీఆర్ మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ నేతలు ప్రమాణం చేస్తారని.. ఆ తర్వాత పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసినా తమకు ఓటు వేశారని.. ఆ పార్టీ నేతలు చెబుతారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు జాదూగాళ్లు అని దెప్పిపొడిచారు. అన్ని మతాల వారిని, అన్నివర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అవ్వా, తాతలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని అన్నారని.. ఇచ్చారా అని నిలదీశారు. మహిళలకు రూ. 2500 ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వాస్తవం కాలేదని, పేదల ఆశలు దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజల కష్టాలు తగ్గాయి. ఉచిత మంచినీళ్లు, బస్తీ దవాఖానాలు, రూ.5 భోజనం, పింఛన్లు, రంజాన్ తోఫాతో పాటు అనేక పథకాలు అమలు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను బకాయిలతో ముంచేసింది. వృద్ధులు, రైతులు, మహిళలు అందరిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం మోసపోయాం.. కానీ ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోవద్దు. అందుకే మేం కూడా జూబ్లీహిల్స్‌కు వచ్చి ప్రచారం చేస్తామని గ్రామల నుంచి రైతులు, ప్రజలు చెబుతున్నారని అన్నారు. మోసాన్ని మోసంతోనే జయించాలి. ప్రజల నిజమైన అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలి. తెలంగాణలోని గరీబోళ్లు, కార్మికులు, రైతులు అందరూ జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. జైత్రయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. వచ్చే నెల 11న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ కోరారు. మీ ఓటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. కేసీఆర్ పాలనలో సాధించిన అభివృద్ధిని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు.

# కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

**ఆర్‌టిఎ అధికారుల విస్తృత దాడులు**

**ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు. తెలంగాణలో వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగింది.

# ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

**వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్**

**ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టికల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ స్జబెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

# చిరు అనుమతి లేకుండా ఫోటోలు పేర్లు వాడరాదు

**హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఉత్తర్వులు జారీ**

**పోస్టులు, వీడియోలు క్రియేట్ చేసిన 30మందికి నోటీసులు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అగ్ర కథానాయకుడు చిరంజీవి అనుమతి లేకుండా ఆయన పేరు, ఫొటో, వాయిస్‌లను వాడకూడదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సామాజిక మాధ్యమాల వేదికగా తమ పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారంటూ పలువురు అగ్ర నటులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎఐ మార్ఫింగ్, వాయిస్ సింథసైజ్ ద్వారా ప్రతిష్ట దెబ్బతింటోందని నటీనటుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిరంజీవి హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, చిరంజీవికి అనుకూలంగా తీర్పునిచ్చింది. టీఆర్పీ, లాభాల కోసం చిరంజీవి పేరును దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. ఎట్టి పరిస్థితుల్లో చిరంజీవి పేరును వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించవద్దని హెచ్చరించింది. మార్ఫింగ్ చేసిన డిజిటల్ వేదికలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఇలాంటి పోస్టులు, వీడియోలను క్రియేట్ చేసిన 30 మందికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 27కి వాయిదా వేసింది. తాజాగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ కలిసినప్పుడు ఇదే విషయమై చిరంజీవి ఫిర్యాదు చేశారు. దీనిని సమర్థంగా అమలులోకి తీసుకురావడానికి న్యాయ నిపుణుల సలహాలు కోరారు. ఇటువంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు చట్టాలు మరింత కఠినంగా ఉండాల్సిన అవసరంపై ఇరువురు చర్చించారు. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు రావడంలో కృషి చేసిన అడ్వకేట్ ఎస్.నాగేశ్ రెడ్డి, ఆయన బృందానికి చిరు ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

**పులచోట్ల దంచికొట్టిన వర్షంతో జలమయం**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం కాస్త ఎండగా ఉన్నా, అంతలోనే ఆకాశం మేఘావృతం కావడంతో ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. బోరబండ, రెహమాత్ నగర్, యూసఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాలలో వర్షం కురిసింది. అలాగే, కోఠి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్ పరిసర ప్రాంతాలలో మోస్తారు వర్షపాతం నమోదైంది. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇక పలు ప్రాంతాలలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. అల్ప పీడనం కారణంగా నగరంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఔటర్ వద్ద బోల్తా పడ్డ ట్రావెల్స్ బస్సు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

**ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు**

**బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు..అంతలోనే ప్రమాదం**

**వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

కర్నూలు, అక్షరకలం ప్రతినిధి

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# బీహార్‌లో ఎన్నికల కోలాహలం

**మరోవైపు ఛత్ పూజా సందడి**

పాట్నా, అక్షరకలం ప్రతినిధి

బీహార్‌లో ప్రస్తుతం ఓట్ల పండుగ జరుగుతోంది. తాజాగా ఓట్ల పండుగతో పాటు తరతరాలుగా ఆచారంగా వస్తున్న ఛత్ ఫెస్టివల్ కూడా వచ్చేసింది. దీంతో రాష్ట్రమంతటా సందడి.. సందడి వాతావరణం.. కోలాహలం కనిపిస్తోంది. నాలుగు రోజుల పాటు ఛత్ పండుగ జరగనుంది. శనివారం ప్రారంభం కావడంతో సందడి నెలకొంది. ఈ పండుగ కోసం రాష్ట్రం బయట ఎక్కడున్నా సరే సొంత గ్రామాలకు వచ్చేస్తారు. అంత ఉత్సాహంగా.. ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఛత్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఛత్ అనేది ఒక పురాతన ఇండో–నేపాల్ హిందూ పండుగ. తూర్పు భారతదేశం–దక్షిణ నేపాల్‌కు చెందిన పండుగ. ముఖ్యంగా భారతదేశంలోని బీహార్, జార్ఖండ్, తూర్పు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ పండుగ జరుపుకుంటారు. అలాగే నేపాల్‌లోని కోషి, గండకి, బాగ్మతి, లుంబిని, మాధేష్ ప్రావిన్సుల్లో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు కూడా ఎంతో ఆనందంగా ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తారు. ఛత్ పండుగను దీపావళి తర్వాత 6 రోజులకు జరుపుకుంటారు. ఈ పండుగను 'సూర్య షష్టి వ్రతం'గా పిలుస్తారు. మూడు రాత్రులు–నాలుగు పగళ్లు ఆచరాలు పాటిస్తారు. ఎంతో భక్తితో ఉపవాసం ఉండి.. పవిత్ర స్నానం చేసి సూర్య నమస్కారాలు చేస్తారు. వ్యక్తిగత కోరికలు నెరవేర్చాలని కోరుతూ సూర్యుడికి ప్రార్థనలు చేస్తారు. అందుకే ఈ పండుగను 'సూర్య షష్టి వ్రతం'గా పిలుస్తారు. ఇక భక్తులంతా ఒకేలాటి ప్రసాదాలు, నైవేద్యాలు సిద్ధం చేసుకుంటారు. ఛత్ పండుగలో స్వచ్ఛత, భక్తి, సాంస్కృతి గొప్పతనాన్ని సూచిస్తాయి. ఛత్ పండుగ అనేది అత్యంత పర్యావరణ అనుకూల మత పరమైన పండుగుల్లో ఒకటిగా పర్యావవరణవేత్తలు అభివర్ణిస్తారు. ఛత్ పూజను సూర్య దేవుడికి అంకితం చేస్తారు. ఛత్ మాతను కూడా పూజిస్తారు. పిల్లలకు అనారోగ్యాలు, వ్యాధుల నుంచి రక్షణ, దీర్ఘయుష్షుతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. అక్టోబర్ 25 నుంచి 28 వరకు నాలుగు రోజుల పాటు చాలా భక్తితో నిర్వహిస్తారు. ఈ పండుగను మహిళలే కాకుండా.. పురుషులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో చేపడతారు. ఉదయం సూర్య భగవానుని పూజించిన తర్వాత రాత్రిపూట ఛత్ పాటలు పాడతారు. అంతేకాకుండా వ్రత కథను చదువుతారు. ప్రతి రోజు ఉదయం 5–7 చెరుకు కర్రలను కలిపి ఒక మండపాన్ని ఏర్పాటు చేస్తారు. దాని కింద 12–24 దీపాలు వెలిగించి తేకువాతో పాటు సీజనల్‌లో వచ్చే పండ్లను సమర్పిస్తారు. మరుసటి రోజు ఉదయం 3–4 గంటల మధ్యే ఈ ఆచారాన్ని పూర్తి చేసేస్తారు. అనంతరం సూర్యుడు ఉదయించగానే సూర్య నమస్కారాలు చేసి వ్యక్తిగత కోరికలను తీర్చాలని ప్రార్థిస్తారు. అనంతరం నైవేద్యాలను అంకితం చేస్తారు. ప్రతి రోజున నది ఒడ్డునే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# మరోమారు స్వల్పంగా పెరిగిన బంగారం ధర



**హైదరాబాద్,**

ఆల్ టైమ్ రికార్డ్ స్థాయిల నుంచి క్రమంగా దిగి వస్తున్న బంగారం ధర శనివారం ట్రేడింగ్‌లో స్వల్పంగా పెరిగింది. దీపావళి తర్వాత బంగారం ధర భారీగా తగ్గిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా పసిడి ధరలు క్రమంగా దిగివచ్చాయి. అయితే శనివారం ట్రేడింగ్‌లో మాత్రం బంగారం స్వల్ప పెరుగులను నమోదు చేసింది.శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 25, 620కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 125 రూపాయల మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 15, 150కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 115 రూపాయల మేర పెరుగుదల నమోదు చేసింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 15, 300కి చేరుకుంది.

# ఈ దశాబ్దం మోదీదే


## సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు

## ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాల అమలు

## జాతీయవార్తా సంస్థ ఇంటర్వ్యూలో చంద్రబాబు

**అమరావతి,**

ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు .కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు.



బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ (ఖఓ ఓనీటతి)దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఎ÷-లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

# ఎపి ప్రగతిలో కొత్త బాగస్వామ్యం

## ఆస్ట్రేలియా పర్యటనపై లోకేశ్



**హైదరాబాద్,**

ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధప్రదేశ్‌కు ప్రయోజన కరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.

# హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం

## దీనిపై ఇక నిత్యం పోరాడుతూనే ఉంటాం

## అవినీతిలో మునిగి తేలుతున్న మంత్రులు

## మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు



**హైదరాబాద్,**

ఇందిరమ్మ రాజ్యంలో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఓ పని టెండర్‌కు సంబంధించి మంత్రుల మధ్య వివాదం తలెత్తితే సీఎం ఇద్దరినీ కూర్చో బెట్టి వాటాలు పంచారని ధ్వజమెత్తారు. డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని గన్ పెట్టి బెదిరించారని, ఇందులో సీఎం పాత్ర ఉందని మంత్రి కూతురే ఆరోపించారన్నారు. ముఖ్యమంత్రి, సీఎం పేషీ మీద వచ్చిన ఆరోపణలు ప్రజలకు తెలుసునని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, డాక్టర్ కే. సంజయ్, పార్టీ నేతలు ఆయాచితం శ్రీధర్, కే. కిషోర్ గౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం సీసాల హోలోగ్రాం కుంభకోణంలో సీఎం, మంత్రి మధ్య తలెత్తిన వివాదంలో అధికారిని బలి చేశారని మండిపడ్డారు. అవినీతి, ముడుపుల మీద మంత్రులు రోజూ కొట్లాడుకుంటున్నారని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యమంటే కుంభకోణాల నిలయం, అవినీతి మయంగా మారిందన్నారు. తెలంగాణలో రోడ్లకు మహర్దశ అని మంత్రులు అంటున్నారని, రూ.27 వేల కోట్లతో రోడ్లు వేయబోతున్నామని మంత్రులు చెప్పారని, ఇందులో వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపించారు. హ్యామ్ కాదు.. అది ఒక పెద్ద స్కామ్ అని, రోడ్లు బాగుచేసే ముసుగులో దోపిడీకి రంగం సిద్ధమైందన్నారు. 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హ్యామ్ ) టెండర్లలో రూ.8 వేల కోట్ల కుంభకోణం జరిగింది. హ్యామ్‌లో కిలోమీటర్‌కు 85 శాతం అంచనా వ్యయం పెంచారు. రూ.9 వేల కోట్లతో పూర్తయ్యే



రోడ్లకు రూ.17 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఇందులో రూ.8 వేల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం లూటీ చేస్తున్నది. సీఆర్ఎఫ్ కింద కిలోమీటర్‌కు రూ.కోటి 75 లక్షలు ఖర్చు అవుతుంది. హ్యామ్ కింద ఇచ్చిన టెండర్లలో కిలోమీటర్‌కు రూ.3కోట్ల 30 లక్షల వ్యయం అవుతుంది. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన రోడ్ల పనుల టెండర్ల జీవో, హ్యామ్ జీవో కేవలం పది రోజుల తేడాలో వచ్చాయి. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన జీవోలో కిలో మీటర్‌కు ఓ రేటు, హామ్ జీవోలో మరో రేటు ఎలా ఉంటుంది. హ్యామ్ రోడ్ల టెండర్లు దక్కించుకున్న వారికి 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ రూ.17 వేల కోట్ల మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎవరి జేబుల్లోకి వెళ్తాయో అందరికీ తెలుసు. హ్యామ్ కింద కిలోమీటర్ రోడ్డుకు మెయింటెనెన్సుకు మరో రూ.2.5 కోట్లు కేటాయిస్తున్నారు. అంటే కిలోమీటర్ రోడ్డుకు హామ్ కింద రూ.6 కోట్లు ఖర్చవుతుంది. హ్యామ్‌లో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం ప్రైవేటు సంస్థలు భరిస్తాయని అంటున్నారు. ప్రైవేటు సంస్థలు బ్యాంకుల నుంచి తెచ్చే అప్పులకు ప్రభుత్వమే వడ్డీ కట్టాల్సి ఉంటుంది. మొత్తం మీద హ్యామ్ మోడల్ ప్రజల మీద పెను భారం మోపేదిగా ఉంది. ఈ టెండర్లను తక్షణమే రద్దు చేయాలి. హ్యామ్ రోడ్లలో పాలుపంచుకుంటున్న ఇంజినీర్లు, అధికారులు, బడా కాంట్రాక్టర్లు ప్రభుత్వ దోపిడీలో భాగస్వామ్యం కావద్దని మనవి. ఇందులో పెద్ద అవినీతి జరుగుతున్నందున కేంద్ర దర్యాప్తు సంస్థలు తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రం నుంచి ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా హ్యామ్ టెండర్లపై సీబీఐ దర్యాప్తు చేయించాలి. దోచుకునే విషయంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ అయ్యింది. ఢిల్లీకి మాటి మాటికీ సీఎం వెళ్లేది తన అవినీతి నుంచి కాపాడుకునేందుకే. పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వరు కానీ హ్యామ్ కింద మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎలా చేస్తారు?. హ్యామ్ రోడ్ల నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లకు హాని చేసే విధంగా ఉన్నాయ్. రూ.8 వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసే విధంగా ఉన్న హామ్ రోడ్ల టెండర్లపై ప్రతి వేదిక మీద మా గొంతు ఎత్తుతాం' అని చెప్పారు.

# వైద్యురాలి ఆత్మహత్యపై దర్యాప్తు

## తొలుత ఫిర్యాదుపై ఎందకు స్పందించలేదు

## బిజెపి ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ ఎదురుదాడి

**ముంబై,**

మహారాష్ట్రలో ఓ మహిళా వైద్యురాలి (26) ఆత్మహత్య సంచలనంగా మారింది. సతారా జిల్లా ఆస్పత్రిలోనే వైద్యురాలు ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు ముందు నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసిపెట్టింది. ఎస్ఐ గోపాల్ బద్నే తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని ఆరోపించింది. ఐదు నెలల్లో పలుమార్లు తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. అతడి వేధింపుల వల్లే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపింది. పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు వాపోయింది. ఇక సూసైడ్ నోట్‌లో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓ ఎంపీ, అతడి సహాయకుల నుంచి తీవ్రమైన బెదిరింపులు వచ్చాయని ఆరోపించింది. ఇక వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు పదేపదే తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపింది. అందుకు నిరాకరించడంతో ఎస్ఐ గోపాల్ బద్నేతో పాటు మరికొందరు పోలీసు అధికారులు తనను వేధింపులకు గురిచేశారని ఆరోపించింది. ఇక ఎస్ఐ గోపాల్ బద్నే తనపై ఐదు నెలలుగా అత్యాచారం చేస్తున్నాడని.. పైగా మానసికంగా, శారీరకంగా హింసించాడని వాపోయింది. ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై కూడా ఇవే రకమైన ఆరోపణలు వైద్యురాలు చేసింది. సూసైడ్ నోట్ ఆధారంగా ఎస్ఐ గోపాల్ బద్నే, ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే విచారణలో ఎస్ఐ గోపాల్ బద్నే-వైద్యురాలు బంధువులేనని తేలింది. బంధువు ముసుగులో ఎస్ఐ.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం పొలిటికల్ టర్న్ తీసుకుంది. బీజేపీ కూటమి ప్రభుత్వం నిందితులను కాపాడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నామ్‌దేవ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో కీలక పోస్టు పెట్టారు. రక్షించాల్సి పోలీసులే.. వైద్యురాలిపై వేధింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. తొలుత ఆమె పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే పోలీసులను రక్షిస్తోందని.. అందుకే దురాగతాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఆరోపణలను బీజేపీ నాయకురాలు చిత్ర వాఘ్ ఖండించారు. ఇది సంఘటన దురదృష్టకరమని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు.



# నార్సింగ్‌లో హిట్ అండ్ రన్ కేసు

## కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి

**హైదరాబాద్**

హైదరాబాద్ నార్సింగి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదర్ షాకోట్ చౌరస్తా దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే, హైదర్ షాకోట్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే వ్యక్తిని గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ సందర్భంగా కృష్ణ కారు చక్రాల కింద నలిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఇక, స్థానికులు ఆ కారును ఆపేందుకు ప్రయత్నించినా, మితిమీరిన వేగంతో డ్రైవర్ తప్పించుకున్నాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ, పారిపోయిన కారును గుర్తించేందుకు విచారణ కొనసాగిస్తున్నారు.

## మూసాపేట గూడ్స్‌షెడ్‌లో అగ్నిప్రమాదం

### భారీగా దగ్ధమైన లిక్కర్ నిల్వలు

**హైదరాబాద్,**

హైదరాబాద్ నగరంలోని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇండియన్ కంటైనర్స్ కార్పొరేషన్ డిపోలో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. గోదాంలో నిల్వ ఉంచిన రసాయన విభాగంలో మంటలు ఎగిసిపడ్డాయి. కార్పొరేషన్ గోదాంలో ఉన్న లిక్కర్ నిల్వ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి 6 ఫైర్ ఇంజన్లు చేరుకుని,నలువైపుల నుంచి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించారు. మంటల్లో పెద్ద ఎత్తున లిక్కర్ దగ్ధమైనట్లు అధికారులు గుర్తించారు. కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం వాటిలినట్టు గుర్తించారు. ఈ అగ్నిప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్‌టిఎ

## ప్రైవేట్ బస్సుల్లో విస్తృత తనిఖీలు

## లక్షల్లో జరిమానాలు విధింపు

**అమరావతి,**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు వించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు, ÷ర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి.. ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. ఇప్పటికే విజయవాడ నుంచి బెంగళూరు, హైదరాబాద్ వైపు వెళ్లే పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి పలు ట్రావెల్స్ సంస్థలు..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బంగారం ధరలను నిర్ణయించేదెవరు ?

బంగారం ధరలను ఎవరు నిర్ణయిస్తారు..ఇది అతి పెద్ద ప్రశ్న. సామాన్యుల నుంచి అసామాన్యుల వరకు ఉన్న భేతాళ ప్రశ్న. పెట్టుబడులు పెడుతూ పోతుంటే..అమ్మకాలు పెరిగితే ధరలు తగ్గాలి. కానీ తగ్గడం లేదు. ఇటీవల ఒక్కరోజులో 9వేలు తగ్గిందని తెగ ప్రచారం చేశారు. కానీ ఎంత పెరిగితే 9 వేలు తగ్గిందో చెబితే బాగుండేది. నిజానికి ఇప్పటికే సామాన్యులు వన్ గ్రామ్ గోల్డ్‌పై మోజు పెంచుకున్నారు. గిల్టు నగలకు ప్రాధన్యం పెరిగింది. బంగారంతో పోలిస్తే దీనిని అట్టే గుర్తించలేం. ప్రపంచ వ్యాప్తంగా బంగారం నిల్వలు, పెరుగుదలపై అన్నీ భేతాళ కథలే వినిపిస్తున్నాయి. నిజానికి బంగారం మీద మోజు తగ్గించుకుంటే జీవితాలు బగుపడతాయి. బంగారంపై పెట్టే పెట్టుబడులు ఇతరత్రా రంగాలపై పెడితే మంచిది. బంగారం ధరలు పెరగడం వల్ల మనిషి ప్రాణ్యాలకు విలువ లేకుండా పోతోంది. తులం బంగారం మెడలో వేసుకుని వెళ్లినా పుటుక్కున చంపేసి లాక్కెళ్లుతున్నారు.

ఇటీవల వరుసగా జరిగిన ఘటనలు చూస్తుంటే బంగారం ధరలు పెరగడంతో దొంగలు ప్రాణాలు తీయడానికి కూడా వెనకాడడం లేదు. బంగారం, వెండి ఏది ఉన్నా ప్రాణాలమీదకు రావడం ఖాయం. బంగారం, వెండి ధరలు ఇలా అనూహ్యంగా పెరుగుతూ పోతుంటే సామాన్యులు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టక తప్పడం లేదు. బంగారానికి వన్ గ్రామ్ గోల్డ్ ఆర్నమెంట్లు వచ్చినట్లే ..వెండిలో జర్మన్ సిల్వర్ అందుబాటులోకి వచ్చింది. ఇది కూడా ఎవరు గుర్తించలేరు. అచ్చు వెండిలాగే ఉంటుంది. ఇప్పుడు పెళ్లిళ్లు పేరంటాల్లో జర్మన్ సిల్వర్ తళుక్కుముంటోంది. ఫోటో గ్రఫీ కోసం వన్ గ్రామ్ గోల్డ్ నగలు మెరిసి పోతున్నాయి. ప్రజలు తమవల్ల కానప్పుడు వ్యామోహం తగ్గించుకుంటా రనడానికి ఈ రెండు లోహాల వాడకాన్ని గుర్తించవచ్చు. అయితే భారతదేశంలో బంగారం ధరలు గతంలో ఎప్పుడూ లేనంతగా మరొకసారి చరిత్ర సృష్టిస్తున్నాయి. ఆగస్టు నుండి బంగారం ధరలు ప్రతివారం మూడు నుండి నాలుగుసార్లు కొత్త రికార్డులు సృష్టిస్తూ, ఆకాశాన్నంటుతున్నాయి. వరుసగా ధరల పెరుగు దలతో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైని తాకాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న జియోపాలిటికల్ ఉద్రిక్తతలు, అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం ప్రభావం, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ పెట్టుబడి దారుల నమ్మకంపై దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగారం, వెండి ధరల కదలికలపై అందరి చూపు పడింది. భారతదేశంలో బంగారం ధరల నిరంతర పెరుగుదల అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్ రేట్ల పెరుగుదలతో సమాంతరంగా కొనసాగుతోంది. పెట్టుబడిదారులు భద్రతా ద్రవ్యంగా బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీపావళి వారంలో రికార్డు స్థాయిలను తాకిన తర్వాత, అక్టోబర్ 24న భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు కొంత తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో లాభాల బుకింగ్,డాలర్ బలపడటం వల్ల ధరల్లో స్వల్ప సవరణ కనిపించింది. బంగారం మరియు వెండి ధరలు పరిశీలిస్తే తాజాగా 24 క్యారెట్ బంగారం గ్రాముకు 12,507, 22 క్యారెట్ బంగారం గ్రాముకు 11,464, 18 క్యారెట్ బంగారం గ్రాముకు 9,380 గా ఉంది. వెండి కిలో ధర 1.59 లక్షలుగా నమోదైంది. దీపావళి ర్యాలీ తర్వాత ఇది మార్కెట్ సాధారణ సవరణగా



పరిగణించబడుతోంది. మొత్తంగా బంగారం ధరల పెరుగుదల ఇప్పుడు కొందరికి ఆనందంగానూ ఉంది. తరతరాలుగా ఇంట్లో మూలుగుతున్న బంగారం ఉన్న వాళ్లకు ఇదో ఆస్తిగా నిలుస్తోంది. తులం బంగారంపై బ్యాంకులు కూడా 70 నుంచి 80 వేల వరకు రుణాలను ఇస్తున్నాయి. సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు,పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తాంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేరు. అలాగని బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలన్న అంశాలపై పూర్తి అంచనా, విశ్లేషణలు అవసరం. ఎందుకంటే ఒక్కోసారి మనం కొన్న ధరలు అలాగే ఉంటాయని అనుకోవడానికి లేదు. ఏ క్షణమైనా ధమాల్ మని అనవచ్చు. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. బంగారం ధర పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడమంటే అదొక లాటరీగానే భావించాలి. మార్కెట్ విశ్లేషకుల అంచనా కూడా ఇదే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుందంటున్నారు. కనుక అంతవరకు ఆగితేమంచిదని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉందని, అంతర్జాతీయ స్థాయిలో మార్పులు వస్తే తగ్గడం ఖాయమంటున్నారు. ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభరణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు అనూహ్యంగా ధనం వచ్చి చేరినట్లే. ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయి. వాటిపై బ్యాంకు రుణాలి స్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబ డులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమం లోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోందని విశ్లేషణలు వస్తున్నాయి. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్ మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. అలా పెట్టుబడి పెట్టి మోసపోయిన వారూ ఉన్నారు. కాబట్టి ఈ పెరుగుదలతో ఆనందపడరాదు. మోసపోరాదు.

# చేప పిల్లల పంపిణీపై అనిశ్చితి.!

## నేటికీ చెరువుకు చేరని చేప పిల్లలు

## ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులు

## ఆలస్యంతో ఎవరికి ప్రయోజనం అంటూ మండిపాటు

## చేప పిల్లల స్థానంలో నగదును బదిలీ చేయాలంటూ డిమాండ్

అక్షరకలం నల్గొండ

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా ప్రారంభించిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం అమలుపై ఆదిలోనే అనిశ్చితి నెలకొంది. జులై నెలాఖరులోగా జలాశయాల్లో వదిలితే చేపలు బాగా ఎదుగుతాయి. ఈసారి అక్టోబర్ నెల చివరి దశకు వచ్చినా చేప పిల్లలను వదలకపోవడంతో



మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. చేప పిల్లలను ఆలస్యంగా వదలడం వల్ల ప్రయోజనం ఏముంటుందని మండిపడుతున్నారు. చేప పిల్లల స్థానంలో నగదును బదిలీ చేయాలంటూ పలువురు మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

### లక్ష్యం 5.98 కోట్లు..

నల్గొండ జిల్లాలో మొత్తం 260 సంఘాలు ఉన్నాయి. అందులో పురుష సంఘాలు 211, మహిళా సంఘాలు 31, మార్కెటింగ్ మత్స్య సహకార సంఘాలు 7, లైసెన్స్ దారుల సంఘాలు 11 ఉన్నాయి. ఇందులో 27850 మంది సభ్యులు చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పెద్ద, శాశ్వత, మధ్యతరహా ప్రాజెక్టులన్నీ కలిపి 1371 నీటి వనరులు ఉన్నాయి. ఈ ఏడాది 5.98 కోట్ల చేప పిల్లలు వదలడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### రెండుసార్లు పిలిచినా..

రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కోసం ఆన్లైన్ టెండర్ వేయడానికి గత ఆగస్టు 18వ తేదీ నుంచి 31వ తేదీ వరకు



దరఖాస్తులు ఆహ్వానించగా ఎవరూ ముందుకు రాలేదు. దీంతో రెండోసారి సెప్టెంబర్ 8 వరకు గడువు పెంచినా కూడా ఒక్కరు కూడా టెండర్ వేయలేదు. చేసేది లేక ప్రభుత్వం మరోసారి 12వ తేదీ వరకు గడువు పొడిగించింది. గతేడాది సైతం ఆశించిన స్పందన రాకపోవడంతో 5. 97 కోట్లకు పైగా చేప పిల్లలను వదలాల్సి ఉన్నా కేవలం 2 కోట్ల 10 లక్షల16 వేల చేప పిల్లలను మాత్రమే వదిలారు. ఫలితంగా మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయింది.

### సకాలంలో నిధులు రాకపోవడమే కారణమా.?

గతంలో ఆయా జిల్లాలకు చేప పిల్లలను పంపిణీ చేసిన గుత్తేదారులకు ఇంతవరకు డబ్బులు చెల్లించలేదు. దీంతోనే వారు టెండర్లు వేసేందుకు ముందుకు రాలేదనే ఆరోపణలున్నాయి. ప్రధానంగా పంపిణీ చేసే వారిలో సగం మంది పొరుగు రాష్ట్రానికి చెందిన వారే కావడంతో వారి నుంచి సైతం స్పందన కొరవడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. కాగా నల్గొండ జిల్లాకు సంబంధించి గత ఏడాది నలుగురికి టెండర్లు ఇవ్వగా వారికి సంబంధించి చెల్లించాల్సిన 2 కోట్ల 81 లక్షల బకాయిలు నేటికీ పెండింగ్ లోనే ఉన్నాయి.

### ఈసారి ఆరుగురికి...

ఈసారి చేప పిల్లల పంపిణీ కోసం ఏడుగురు టెండర్లు వేయగా అందులో ఒకరు డిస్ క్వాలిఫై అయి ఆరుగురు ఎంపికయ్యారు. వారిలో ఆంధ్రకు సంబంధించిన గుత్తేదారులు ముగ్గురు ఉండగా తెలంగాణకు సంబంధించిన వారు ముగ్గురు ఉన్నారు. తెలంగాణకు సంబంధించిన వారిలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన వ్యక్తి ఒకరు, అనుముల మండలానికి సంబంధించిన మరొక వ్యక్తి, తిప్పర్తికి చెందిన వ్యక్తి ఒకరు ఉన్నారు.

### అందుబాటులో ఉండని వారికి అదనపు బాధ్యతలా.?

ప్రజలకు అందుబాటులో ఉండని అధికారికి అదనపు బాధ్యతలు అప్పగిస్తే వారి సమస్యలను ఎలా పరిష్కరిస్తారని పలువురు మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. కనీసం ఫోన్ చేసినా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. ఇక అత్యవసర కార్యకలాపాల సంగతి ఏంటని సూటిగా ప్రశ్నిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మత్స్యశాఖ అధికారిగా బాధ్యతలను నిర్వర్తిస్తూ నల్లగొండ జిల్లాకు అదనపు బాధ్యతలు ఉన్నాయని అధికారి మర్చిపోయారని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు మత్స్యశాఖ అధికారి అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

### అందుబాటులోకి రాని అధికారి...

నల్లగొండ జిల్లా ఇన్చార్జి మత్స్యశాఖ అధికారి రాజారామ్ ను అక్షరకలం ప్రతినిధి పలుమార్లు ఫోన్లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

### నేరుగా నగదు బదిలీ చేయాలి..

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం మత్స్య కారులకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం కింద ఇస్తున్న చేప పిల్లలు అక్టోబర్ నెల దాటుతున్న కూడా ఇంతవరకు సప్లై చేయకపోవడం తెలంగాణ ప్రభుత్వం అసమర్థతను తెలియజేస్తుందని పలువురు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఆలస్యంగా పంపిణీ చేయడం వలన చేప పిల్లలు పెరగవు. వాస్తవంగా రాష్ట్రంలోని మత్స్యకారులంతా ముక్తకంఠంతో మాకు ఉచిత నాసిరకం చేప పిల్లలు వద్దు మొర్రో అని మొత్తుకుంటున్నా కూడా బలవంతంగా వారి మీద ఈ పథకాన్ని రుద్దడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఈ పథకం అమలు వలన ఎవరికి మేలు జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే అని, కావాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని బలవంతంగా అమలు చేస్తుందని పేర్కొంటున్నారు. నిజంగా మత్స్యకారులకు మేలు చేయాలని చిత్తశుద్ధి గనక రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే వెంటనే ఈ ఉచిత చేపల పథకాన్ని రద్దుచేయాలని, ఈ పథకం వల్ల దళారులు మాత్రమే లాభపడుతున్నారని అంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి పునర్ ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మా హక్కులు ఎక్కడ..?

## ప్రభుత్వాన్ని నిలదీస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

## బకాయిలు చెల్లించాలని డిమాండ్

## ఈ వయసులో ముప్ప తిప్పలు పెట్టడం భవ్యమా అని ఆవేదన

## హక్కులు తిరిగి వచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరిక

## 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా

## సమస్య పరిష్కరించకుంటే సీఎం ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిక

అక్షరకలం నల్గొండ

ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అందుకోవడంలో ఆలస్యం కారణంగా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఈ డబ్బులు (రిటైర్మెంట్ బెనిఫిట్స్) రాకపోవడంతో, పిల్లల పెళ్లిళ్లు, ఇంటి నిర్మాణం వంటి పనులకు ప్రణాళికలు చేసుకున్న ప్రయోజనం లేకుండా పోయింది. పదవి విరమణ పొంది ఏడాదికి పైగా గడిచిపోయిన బెనిఫిట్స్ రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా హక్కులు ఎక్కడ అంటూ నిలదీస్తూ ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి, కార్యదర్శి ఎస్. రామకృష్ణారెడ్డి, కన్వీనర్ గణేష్, పలువురు కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు ఇప్పటికీ విడుదల కాలేదని ఆరోపించారు. అందాల పోటీల కోసం ఎగబడి నిధులు కేటాయించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను విస్మరించడం తగదన్నారు. ఈ వయసులో ముప్పు తిప్పలు పెట్టడం భవ్యమా అని సీఎంను ప్రశ్నించారు. రావలసిన బకాయిలన్నీ కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని, ఏ ఒక్కటి కూడా విడుదల కాలేదు అన్నారు.

### పదవీ విరమణ వయసు పెంపు నిర్ణయం అమలు ఎప్పుడు అని ప్రశ్నిస్తూనే

గ్రాట్యుటీ బకాయిలు ఎప్పుడు వస్తాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం దీక్షా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మా హక్కులు తిరిగి ఇచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. బకాయిలు అన్ని ఒకే విడతలో చెల్లించే విధంగా ప్రభుత్వంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసి ఇప్పటికి 18 నెలలు కాలం గడిచిన రావాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయట్లేదు. కనీసం దాచుకున్న డబ్బులు జిపిఎఫ్ రూపంలో ఇవ్వకుండా ఆలస్యం చేస్తుందని, రిటైర్డ్ అయిన ఉద్యోగులు విశ్రాంతి తీసుకోకుండా మానసికంగా, ఆర్థికంగా, ఎన్నో ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రిటైర్డ్ అయిన ఉద్యోగులు బకాయిలను చెల్లించాలని లేనియెడల సీఎం ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. తమను మానసికంగా ఇబ్బంది పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని స్పష్టం చేశారు. ఈ నెల 27వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ధనంజయ, ముజా దియా అలీఖాన్, జగన్, రఫత్, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## కొత్త చరిత్ర క్రియేట్ చేసిన ప్రతీక రావల్

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో భారత క్రికెట్‌లో ఒక కొత్త చరిత్ర క్రియేట్ చేసింది. యువ ఓపెనర్ ప్రతీక రావల్ న్యూజిలాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించింది. ఇది ఆమె వన్డే కెరీర్‌లో రెండో సెంచరీ కాగా, ఈ వరల్డ్ కప్‌లో తొలి సెంచరీ. అంతేకాకుండా ఈ మ్యాచ్‌లో సీనియర్ ఓపెనర్ స్మృతి మంధాన కూడా సెంచరీ చేయడంతో, మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు భారత ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే తొలిసారిగా రికార్డు అయింది. తన సెంచరీతో పాటు, ప్రతీక అత్యంత వేగంగా 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచ కప్ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ప్రతీక రావల్ తన బ్యాటింగ్‌తో అదరగొట్టింది. ఢిల్లీకి చెందిన ఈ యంగ్ బ్యాటర్, తన 23వ వన్డే ఇన్నింగ్స్‌లో 120 బంతులు ఎదుర్కొని తన కెరీర్‌లో రెండో సెంచరీని నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో రెండవసారి 50 పరుగుల మార్కును దాటిన ప్రతీక, ఈసారి దాన్ని సెంచరీగా మలచడంలో సఫలమైంది. ఈ మ్యాచ్‌లో ప్రతీక, సీనియర్ ఓపెనర్ స్మృతి మంధానతో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. మంధాన సెంచరీ తర్వాత అవుట్ అయినా, ప్రతీక తన సెంచరీని పూర్తి చేసుకుని జట్టుకు మంచి స్కోరు అందించడంలో కీలకమైంది. ప్రతీక సెంచరీ చేయడంతో భారత క్రికెట్‌లో ఒక అరుదైన రికార్డు నమోదైంది.మహిళల ప్రపంచ కప్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఇద్దరు సెంచరీలు చేయడం ఇది కేవలం మూడవసారి మాత్రమే. కానీ, భారత్ తరఫున ఒకే మ్యాచ్‌లో ఇద్దరు ఓపెనర్లు సెంచరీలు సాధించడం ఇదే మొదటిసారి. మంధాన, ప్రతీక ఈ అరుదైన ఘనతను సాధించారు. సెంచరీతో పాటు, ప్రతీక తన వన్డే కెరీర్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు పూర్తి చేసి ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. ప్రతీక రావల్ కేవలం 23 ఇన్నింగ్స్‌లలోనే 1000 వన్డే పరుగులు పూర్తి చేసింది. ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ లిండ్సే రీలర్ పేరిట ఉన్న ఈ ప్రపంచ రికార్డును ప్రతీక సమం చేసింది. ఈ యువ బ్యాటర్ రాబోయే మ్యాచ్‌లలో కూడా ఇదే ఫామ్‌ను కొనసాగించాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.

## ఫీల్డింగ్ వైఫల్యాలు పరాజయానికి ప్రధాన కారణం

అడిలైడ్ ఓవల్‌లో జరిగిన రెండో వన్డేలో భారత బ్యాటర్లు నిరాశపరిచినా, ఫీల్డింగ్ వైఫల్యాలు టీమిండియా పరాజయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. కీలక ఆటగాళ్లైన కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ వంటి సీనియర్ క్రికెటర్లు చేసిన ఘోర తప్పిదాలు ఆస్ట్రేలియాకు అనుకూలంగా మారాయి. ఈ ముగ్గురు ఆటగాళ్లు చేజార్చిన కీలకమైన క్యాచ్‌లు, రన్-అవుట్ అవకాశాల వల్ల ఆస్ట్రేలియా విజయం సులభమైంది. భారత జట్టుకు ఈ పరాజయం, సిరీస్ కోల్పోవడానికి కారణమైన ఆ ఫీల్డింగ్ తప్పిదాలు ఏమిటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆస్ట్రేలియా లక్ష్య ఛేదనలో ఆ జట్టు టాప్ ఆర్డర్ బ్యాటర్ మ్యాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతనికి భారత ఫీల్డర్ల నుండి పదే పదే లైఫ్ లభించింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో నితీశ్ రెడ్డి వేసిన బంతికి, పాయింట్ ఏరియాలో ఉన్న అక్షర్ పటేల్ మ్యాథ్యూ షార్ట్ క్యాచ్‌ను నేలపాలు చేశాడు. ఆ సమయంలో షార్ట్ కేవలం 24 పరుగులకే ఆడుతున్నాడు. ఒకవేళ ఆ క్యాచ్ పట్టుకుని ఉంటే, మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపడానికి అవకాశం ఉండేది. అక్షర్ పటేలే కాకుండా, సీనియర్ ఆటగాళ్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ కూడా ఫీల్డింగ్‌లో నిరాశపరిచారు. 29వ ఓవర్‌లో వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో మరోసారి మ్యాథ్యూ షార్ట్ అవుట్ అయ్యే అవకాశం వచ్చింది. పాయింట్ వద్ద నిలబడి ఉన్న మహ్మద్ సిరాజ్, ఇది చాలా సులభమైన క్యాచ్ అయినప్పటికీ, దానిని చేజార్చాడు. సిరాజ్ చేసిన ఈ తప్పిదం టీమిండియాకు భారీ నష్టాన్ని కలిగించింది. ఒకానొక సమయంలో మ్యాథ్యూ షార్ట్‌ను రన్-అవుట్ చేసే అవకాశం కూడా భారత్‌కు వచ్చింది. మ్యాట్ రెన్‌షా మొదటి పరుగు తీస్తున్నప్పుడు అతనికి, షార్ట్‌కు మధ్య పరుగుల విషయంలో గందరగోళం ఏర్పడింది. కానీ, కేఎల్ రాహుల్ స్ట్రైకర్ ఎండ్‌లో బంతిని సేకరించడానికి కూడా రాలేదు. దీంతో షార్ట్‌కు మరో లైఫ్ వచ్చింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొత్తం మూడు క్యాచ్‌లు, ఒక రన్-అవుట్ అవకాశాన్ని చేజార్చింది. ఈ ఫీల్డింగ్ వైఫల్యాల కారణంగానే ఆస్ట్రేలియా లక్ష్యాన్ని ఛేదించి, 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాథ్యూ షార్ట్ (74), చివర్లో బ్యాటింగ్ చేసిన కొనోలి, ఓవెన్ ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు. ఫీల్డింగ్ మెరుగ్గా ఉండి ఉంటే, ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉండేది. ఈ ఓటమితో టీమిండియా వన్డే సిరీస్‌ను కోల్పోయింది.

## సర్ఫరాజ్ ఖాన్ వివాదంపై మౌనం వీడిన బీసీసీఐ..

దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి సెలెక్టర్ల నుంచి ఎదురుదెబ్బ తగలడంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సౌత్ ఆఫ్రికా 'ఏ' జట్టుతో జరగనున్న నాలుగు రోజుల మ్యాచ్‌ల కోసం ప్రకటించిన ఇండియా 'ఏ' జట్టులో సర్ఫరాజ్ పేరు లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అద్భుతమైన ఫస్ట్-క్లాస్ రికార్డు ఉన్నప్పటికీ సర్ఫరాజ్‌ను పక్కన పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తగా, ఈ విషయంలో బీసీసీఐ వర్గాలు మౌనం వీడినట్లు తెలుస్తోంది. బీసీసీఐ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం, సర్ఫరాజ్ ఖాన్‌ను ఇండియా 'ఏ' జట్టు నుంచి తప్పించడానికి అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో ఒకటి లేదా రెండు మాత్రమే కావు. సర్ఫరాజ్ ఖాన్ ఇటీవలే క్వాడ్రిసెప్స్ గాయం నుంచి కోలుకున్నాడు. ఈ గాయం కారణంగా అతను దులీప్ ట్రోఫీ, ఇరానీ కప్‌లకు దూరమయ్యాడు. ఇండియా 'ఏ' జట్టులో అతన్ని ఎంపిక చేస్తే, అతను రంజీ ట్రోఫీలో ముంబై తరపున ఆడే కొన్ని ముఖ్యమైన రౌండ్‌లను మిస్ అయ్యే అవకాశం ఉంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత అతను దేశవాళీ క్రికెట్‌లో వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లు ఆడేలా చూడాలనేది సెలెక్టర్ల ముఖ్య ఉద్దేశమని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.భారత టెస్ట్ జట్టులో ప్రస్తుతం 5 లేదా 6వ స్థానాల్లో స్థిరమైన ఆటగాళ్లు ఉన్నారు (రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా వంటి క్రీడాకారులు). సర్ఫరాజ్ దేశవాళీలో ఎక్కువగా మిడిల్ ఆర్డర్‌లోనే బ్యాటింగ్ చేస్తుంటాడు. జాతీయ జట్టులో ఇప్పుడు నెం. 3 స్థానంలోనే కొంచెం అనిశ్చితి ఉంది. కాబట్టి, సర్ఫరాజ్ తన టెస్ట్ జట్టు ఎంపిక అవకాశాలను మెరుగుపరుచుకోవాలంటే, అతను ముంబై రంజీ జట్టులో నెం. 3 లేదా నెం. 4 స్థానంలో బ్యాటింగ్ చేయాలని, తద్వారా కొత్త బంతిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రదర్శించాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం.గతంలో సర్ఫరాజ్‌ను టీమిండియా టెస్ట్ జట్టుకు ఎంపిక చేయకపోవడానికి అతని అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన ఫిట్‌నెస్ లేకపోవడం ఒక ప్రధాన కారణంగా బీసీసీఐ వర్గాలు గతంలోనే వెల్లడించాయి. దీనిపై దృష్టి సారించిన సర్ఫరాజ్ ఇటీవల 17 కిలోల వరకు బరువు తగ్గి ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకున్నప్పటికీ, గతంలో ఫీల్డ్‌లో, వెలుపల అతని ప్రవర్తన విషయంలో కొన్ని సంఘటనలను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.: రజత్ పాటిదార్, రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లు దేశవాళీలో నిలకడగా రాణించడంతో పాటు, ప్రస్తుతం టీమిండియాకు అందుబాటులో ఉన్న కేఎల్ రాహుల్ వంటి సీనియర్ ఆటగాళ్లు కూడా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ముందు మ్యాచ్ ప్రాక్టీస్ కోసం 'ఏ' జట్టులో ఆడటానికి ఆసక్తి చూపడం కూడా సర్ఫరాజ్‌కు ఈసారి చోటు దక్కకపోవడానికి మరో కారణంగా నిలుస్తోంది. మొత్తం మీద, సర్ఫరాజ్ ఖాన్ భారత టెస్ట్ జట్టు ప్రణాళికల్లో లేడని చెప్పడం సరికాదని, అతను ప్రతిభావంతుడైన ఆటగాడని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నప్పటికీ, అతన్ని ఎంపిక చేయకపోవడం వెనుక కేవలం ఫామ్ మాత్రమే కాకుండా, జట్టు అవసరాలు, గాయం నుంచి కోలుకునే ప్రక్రియ, బ్యాటింగ్ స్థానం వంటి అంశాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. సర్ఫరాజ్ తన బ్యాటింగ్‌తో పాటు మిగిలిన అంశాలపై కూడా దృష్టి సారిస్తే జాతీయ జట్టు తలుపులు త్వరలోనే తెరుచుకుంటాయని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## భారత అభిమానుల అపోహ సరికాదు

### టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్

కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్లు సరిగ్గా ఆడరనే వాదనను టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తప్పుబట్టాడు. ఇది అపోహ మాత్రమేనని, ఇలా ఎవరూ ఆడరని స్పష్టం చేశాడు. రోహిత్ శర్మ నుంచి టీమిండియా వన్డే సారథ్య బాధ్యతలను శుభ్‌మన్ గిల్ అందుకున్న సంగతి తెలిసిందే. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి మ్యాచ్‌తో శుభ్‌మన్ గిల్ వన్డే సారథ్యం మొదలవ్వగా.. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దారుణంగా విఫలమయ్యారు. దాంతో కొత్త కెప్టెన్ నాయకత్వంలో పాత సారథి ఆడకపోవడం కొత్త కాదని ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు.ఈ వాదనపై తాజాగా మాట్లాడిన గవాస్కర్ అసహనం వ్యక్తం చేశాడు. ఇలా ఏ ఆటగాడు చేయడని స్పష్టత ఇచ్చాడు. 'గత కొన్నేళ్లుగా భారత అభిమానులకు ఓ అపోహ ఉంది. కొత్త సారథి నాయకత్వంలో పాత కెప్టెన్ సరిగ్గా ఆడడని భావించడం అలవాటుగా మారిపోయింది. తమ అత్యుత్తమ క్రికెట్‌ను ప్రదర్శించకుండా నూతన కెప్టెన్‌ను ఇబ్బంది పెడుతున్నారంటూ కామెంట్స్ చేస్తారు. వారికి నిజంతో పనిలేదు. అసలు వాస్తవం ఏంటంటే.. కెప్టెన్సీ మార్చాక అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వకపోతే జట్టులో నుంచి తప్పిస్తారని కూడా ఆటగాడికి తెలుసు. అలాంటప్పుడు సారథ్యం కోల్పోయినందుకు ఎంత బాధపడినా.. ఏ ఆటగాడు కూడా ఉద్దేశపూర్వకంగా సరిగ్గా ఆడకుండా ఉండడు.ఇద్దరు సీనియర్ ఆటగాళ్లను నయా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ హ్యాండిల్ చేయగలడా? చాలా మందికి ఉన్న సందేహం. వన్డే సిరీస్‌కు ముందే శుభ్‌మన్ గిల్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. కెప్టెన్‌గా వచ్చినా సరే వారిద్దరితో తన సంబంధాలు ఎప్పటిలానే కొనసాగుతాయని తెలిపాడు. అవసరమైనప్పుడు వారి సూచనలు, సలహాలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయనని కూడా చెప్పాడు. ఈ ఇద్దరి వల్ల గిల్‌కే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. అత్యుత్తమ వన్డే ప్లేయర్లు జట్టులో ఉంటే కెప్టెన్‌కే లాభం.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

## కోహ్లిని అవుట్ చేసేందుకు ఆసీస్ భారీ ప్లాన్!

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్ ఆడుతుండటం వల్ల వారు పరుగులు సాధిస్తారనే ఆశ అభిమానుల్లో ఉంది. కానీ ఒకే లక్ష్యంతో వారు అవుట్ కావడం నిరాశపరిచింది. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియాలో తొలిసారి వన్డే క్రికెట్‌లో డకౌట్‌గా నిలిచి నిరాశపరిచాడు. ఈ నేపథ్యంలో రేపు (అక్టోబర్ 23) అట్లాంటాలో జరగనున్న రెండో వన్డేలో అతను గొప్పగా రాణిస్తాడని అభిమానుల్లో అంచనా ఉంది. ఈ పరిస్థితిలో ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ షార్ట్ మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ రెండవ వన్డేలో సులభంగా ఔట్ చేస్తామని చెప్పాడు. "సాధారణంగా నేను ఫాస్ట్ బౌలర్లకు సూచనలు ఇవ్వను. కానీ విరాట్ కోహ్లీ ఇటీవల ఆఫ్ స్టంప్ బంతుల నెట్స్‌లో కచ్చితంగా ఔట్ అవుతున్నాడు. కాబట్టి జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి బౌలర్లు ఆ బంతులను అతనికి చాలా వేస్తారు. కాబట్టి వారికి ఏమి చేయాలో తెలుసు" అని అన్నాడు. "ఆస్ట్రేలియాలో భారత జట్టుకు చాలా మంది అభిమానులు ఉన్నారు. కాబట్టి విరాట్ కోహ్లీ లాంటి వ్యక్తి ఆస్ట్రేలియాలో ఆడటం చాలా బాగుంటుంది. అతనిలాంటి ఆటగాడితో మైదానాన్ని పంచుకోవడం గొప్ప విషయం" అని ఆయన అన్నారు.

## ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ఐదుగురు ఆటగాళ్లు ఔట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో పర్ఫామెన్స్ ఆధారంగా అన్ని టీమ్‌లు రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఓ అంచనాకు వస్తున్నాయి. మినీ వేలానికి ముందు రిలీజ్ చేసే ఆటగాళ్ల లిస్ట్‌ను తయారు చేసే పనిలో పడ్డాయి. ఈ సీజన్‌లో వరుసగా నాలుగు విజయాలతో అద్భుతంగా ఢిల్లీ క్యాపిటల్స్.. ఆ తరువాత అదే ఊపును కొనసాగించలేక ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించకలేకపోయింది. లీగ్‌లో 15 పాయింట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. దీంతో మినీ వేలానికి కొంతమంది ప్లేయర్లను విడుదల చేసే యోచనలో ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్‌ను టీమ్ నుంచి రిలీజ్ చేసి.. వేలంలో రైట్-టు-మ్యాచ్ ఆప్షన్ ద్వారా రూ.9 కోట్లకు తిరిగి తీసుకుంది. అయితే ఆడిన ఆరు మ్యాచ్‌లలో 105.77 స్ట్రైక్ రేట్‌తో కేవలం 55 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తరువాత తుది జట్టు నుంచి కూడా తప్పించారు. దీంతో 2026 వేలానికి ముందు ఫ్రేజర్-మెక్‌గుర్క్‌ను టీమ్ నుంచి రిలీజ్ చేసే అవకాశం కనిపిస్తోంది. అతన్ని రిలీజ్ చేస్తే.. పర్స్‌లో రూ.9 కోట్లు మిగులుతాయి. ఐపీఎల్ కెరీర్‌లో ఇప్పటివరకు 15 మ్యాచ్‌లు ఆడి.. 199.48 స్ట్రైక్ రేట్‌తో 385 పరుగులు చేశారు. టీమిండియా పేసర్ ముఖేష్ కుమార్‌ను మెగా వేలంలో రైట్ టు మ్యాచ్ కార్డు ఉపయోగించి రూ.8 కోట్లకు డీసీ తీసుకుంది. అయితే ముఖేష్ అంచనాలను అందుకోలేకపోయాడు. 12 మ్యాచ్‌ల్లో 12 వికెట్లు తీసి.. 10.32 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. 2026 వేలానికి ముందు ముఖేష్‌ను విడుదల చేసి.. మరో స్పీడ్ బౌలర్‌ను తీసుకునేందుకు ఢిల్లీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటివరకు 32 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 10.39 ఎకానమీ రేట్‌తో 36 వికెట్లు పడగొట్టాడు ముఖేష్. ఫాఫ్ డు ప్లెసిస్‌ను వేలంలో రూ.2 కోట్లకు దక్కించుకుంది ఢిల్లీ. తన ఫిట్‌నెస్‌తో ఇబ్బంది పడిన డుప్లెసిస్.. 9 మ్యాచ్‌లు ఆడి 22.44 సగటు, 123.92 స్ట్రైక్ రేట్‌తో 202 పరుగులు చేశాడు. డుప్లెసిస్ వయస్సు, ఫిట్‌నెస్‌ను దృష్టిలో ఉంచుకుని.. మినీ వేలానికి ముందు రిలీజ్ చేసే ఛాన్స్ ఉంది. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 154 మ్యాచ్‌ల్లో 35.09 సగటు, 135.78 స్ట్రైక్ రేట్‌తో 4773 పరుగులు చేశాడు డుప్లెసిస్. పేసర్ మోహిత్ శర్మను రూ.2.2 కోట్లకు వేలంలో తీసుకుంది ఢిల్లీ క్యాపిటల్స్. ఈ సీజన్‌లో ఎనిమిది మ్యాచ్‌లలో 10.28 ఎకానమీ రేటుతో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. 2026 వేలానికి ముందు మోహిత్ శర్మను రిలీజ్ చేసి.. యంగ్ పేసర్‌ను తీసుకోవచ్చు. ఇప్పటివరకు 120 మ్యాచ్‌ల్లో 134 వికెట్లు పడగొట్టాడు మోహిత్ శర్మ. ఐపీఎల్ 2025 మెగా వేలంలో శ్రీలంక పేసర్ దుష్మంత చమీరను రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది డీసీ. అయితే 6 మ్యాచ్‌లు ఆడగా.. 11.40 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. కేవలం 4 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. పవర్‌ప్లే, డెత్ ఓవర్లలో చాలా ధారాళంగా పరుగులు ఇచ్చాడు. చమీరాను వేలంలో రిలీజ్ చేసి.. మరో బలమైనే విదేశీ పేసర్‌ను తీసుకోవచ్చు. చమీర ఇప్పటివరకు 19 మ్యాచ్‌ల్లో 9.72 ఎకానమీతో 13 వికెట్లు తీశాడు.

## కోహ్లీ, రోహిత్ వైఫల్యానికి వాతావరణమే కారణం

సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు. భారీ అంచనాలతో ఆస్ట్రేలియాతో తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్, కోహ్లీ కనీసం రెండంకెల స్కోర్ కూడా చేయలేదు. దాంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. వారి వైఫల్యం టీమిండియా పతనాన్ని శాసించింది.అయితే కోహ్లీ, రోహిత్ వైఫల్యానికి వాతావరణమే కారణమని టీమిండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ వెల్లడించాడు. ఒక్క మ్యాచ్‌లో రాణించలేకపోయినంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. రోహిత్, విరాట్‌కు ఎంతో అనుభవం ఉందని, ఎలా ఫామ్ అందుకోవాలో వారికి తెలుసని చెప్పాడు.'రోహిత్, విరాట్ కోహ్లీ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు ఆటకు దూరమయ్యారని అనుకోవడం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఐపీఎల్ ఆడారు. ఇప్పుడు అత్యుత్తమంగా సన్నద్ధమయ్యారు. అయితే తొలి వన్డేకు వర్షం పలుమార్లు అంతరాయం కలిగించింది. వాతావరణం వల్ల ఆటపై ఏకాగ్రత కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఆసీస్ ముందుగా బ్యాటింగ్ చేసినా ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యేవి.

## ఇషాన్ కిషన్‌కు భారీ డిమాండ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్న వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్?కు భారీ డిమాండ్ ఏర్పడింది. ఐపీఎల్ 2026 కోసం మూడు జట్లు ఆయనను కొనుగోలు చేయాలని చూస్తున్నాయని సమాచారం. ఈ మూడు జట్లు ఇషాన్ కిషన్‌ను తమ జట్టులో చేర్చుకోవడానికి ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ట్రేడ్ ద్వారా లేదా పూర్తి డబ్బుతో కొనుగోలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2024 వరకు ముంబై ఇండియన్స్?లో భాగంగా ఉన్నారని, అయితే ఆ తర్వాత ముంబై ఆయనను కొనసాగించలేదని, ఐపీఎల్ 2025 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 11.25 కోట్ల రూపాయల భారీ మొత్తానికి ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేసిందని తెలిసిందే. ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేయడానికి ముంబై ఇండియన్స్ ఆసక్తి చూపింది. వీరితో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ కూడా ఇషాన్ కిషన్‌ను తమ జట్టులో చూడాలని కోరుకుంటున్నాయి. ఇప్పుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇషాన్ కిషన్‌ను విడుదల చేస్తుందా లేదా అనేది చూడాలి. సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యా మారన్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అనేది ఆసక్తికరంగా మారింది. ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2025లో మంచి ప్రదర్శన చేశాడు. పెద్ద విషయం ఏమిటంటే, ఆయన సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున తన మొదటి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. అయితే ఆ తర్వాత ఆయన మొత్తం సీజన్‌లో మరో హాఫ్ సెంచరీ మాత్రమే చేయగలిగాడు. ఆయన 14 మ్యాచ్‌లలో 35.40 సగటుతో 354 పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 150 కంటే ఎక్కువగా ఉంది. ఇషాన్ గణాంకాలు బాగున్నాయి. ముఖ్య విషయం ఏమిటంటే, ఆయన వికెట్ కీపర్ కూడా, భారతదేశంలోని టాప్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. ఇషాన్ కిషన్ ఐపీఎల్ కెరీర్ అద్భుతంగా ఉంది. ఈ ఆటగాడు 119 మ్యాచ్‌లలో 29.11 సగటుతో 2998 పరుగులు చేశాడు. ఆయన ఇప్పటివరకు 17 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. మంచి విషయం ఏమిటంటే, ఇషాన్ కిషన్ ఐపీఎల్‌లో నిలకడగా మంచి ప్రదర్శన చేస్తూ వస్తున్నాడు. 2019 నుండి ఈ ఆటగాడు ఐదు సీజన్‌లలో 300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.

## తొలి మ్యాచ్‌లోనే ఐదు వికెట్లతో సంచలనం

### పాకిస్తాన్ స్పిన్నర్ ఆసిఫ్ అఫ్రిది రికార్డు

పాకిస్తాన్, సౌతాఫ్రికా మధ్య రావల్పిండిలో రెండవ టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ కు చెందిన దాదాపు 39 ఏళ్ల స్పిన్నర్ ఆసిఫ్ అఫ్రిది తొలిసారిగా టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. తన మొదటి మ్యాచ్‌లోనే ఆసిఫ్ అఫ్రిది అద్భుతమైన బౌలింగ్ తో 92 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. టెస్ట్ మ్యాచ్‌లో మొదటిసారిగా ఆడినప్పుడు ఐదు వికెట్లు తీసిన అతి పెద్ద వయస్కుడైన బౌలర్‌గా ఆసిఫ్ నిలిచాడు. ఆసిఫ్ అఫ్రిది 38 సంవత్సరాల, 301 రోజుల వయస్సులో ఈ ఘనతను సాధించాడు. ఆసిఫ్ సౌతాఫ్రికాతో జరిగిన రెండవ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు తీశాడు. ఆసిఫ్ అఫ్రిది కంటే ముందు, టెస్ట్ మ్యాచ్‌లో మొదటిసారిగా ఆడినప్పుడు అత్యధిక వయస్సులో 5 వికెట్లు తీసిన రికార్డు ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ చార్లెస్ మారియట్ పేరిట ఉంది. మారియట్ వెస్టిండీస్‌తో 1933లో 37 సంవత్సరాల, 332 రోజుల వయస్సులో ఈ ఘనతను సాధించాడు. రావల్పిండి టెస్ట్‌లో పాకిస్తాన్ జట్టు ఇప్పుడు ఓటమి అంచున ఉంది. పాకిస్తాన్ ఈ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 333 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా దక్షిణాఫ్రికా 404 పరుగుల స్కోరు సాధించింది. దక్షిణాఫ్రికా తరఫున ఎనిమిదవ స్థానంలో వచ్చిన సెనురన్ ముత్తుసామి 89 పరుగులతో చివరి వరకు క్రీజులో ఉన్నాడు, 10వ స్థానంలో వచ్చిన కేశవ్ మహారాజ్ 30 పరుగులు, 11వ స్థానంలో వచ్చిన కగిసో రబాడా 71 పరుగుల ఇన్నింగ్స్ ఆడారు. దీనికి సమాధానంగా పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్‌లో మూడవ రోజు ఆట ముగిసే సమయానికి 94 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతానికి వారి మొత్తం ఆధిక్యం కేవలం 23 పరుగులు మాత్రమే. బాబర్ అజామ్ 83 బంతుల్లో 7 ఫోర్లతో 49 పరుగులతో క్రీజులో ఉన్నాడు. మహ్మద్ రిజ్వాన్ 49 బంతుల్లో ఒక ఫోర్‌తో 16 పరుగులతో క్రీజులో ఉన్నాడు.పాకిస్తాన్ ఈ టెస్ట్‌లో 39 ఏళ్ల ఆసిఫ్ అఫ్రిదికి మొదటిసారిగా ఆడే అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం ఆయన వయస్సు దాదాపు 38 సంవత్సరాల, 300 రోజులు, కానీ డిసెంబర్‌లో ఆయనకు 39 సంవత్సరాలు నిండుతాయి. ఆసిఫ్ పాకిస్తాన్ తరఫున టెస్ట్ క్రికెట్‌లో రెండవ అతి పెద్ద వయస్సులో మొదటిసారిగా ఆడిన క్రికెటర్‌గా నిలిచాడు. టెస్ట్ క్రికెట్‌లో పాకిస్తాన్ తరఫున అత్యధిక వయస్సులో మొదటిసారిగా ఆడిన ఆటగాడు మిరాన్ బక్ష్, ఆయన 1955లో భారత జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 47 సంవత్సరాల 284 రోజుల వయస్సులో ఆడాడు.

## నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం

భారతదేశ స్టార్ ఒలింపిక్ అథ్లెట్ నీరజ్ చోప్రాకు బుధవారం భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ పదవి లభించింది. క్రీడల్లో ఆయన సాధించిన గొప్ప విజయాలు, యువతను ప్రేరేపించినందుకు నీరజ్‌కు ఈ గౌరవం దక్కింది. ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక దళాల అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది సమక్షంలో ఆయనకు ఈ పదవిని అందజేశారు. నీరజ్ చోప్రా నాయిబ్ సుబేదార్ హోదాలో 2016లో భారత సైన్యంలో చేరారు. 2021లో ఆయనకు పదోన్నతి లభించి సుబేదార్ పదవిని పొందారు. ది గెజెట్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఈ నియామకం ఏప్రిల్ 16 నుండి అమలులోకి వచ్చింది. 2016లో ఆయన భారత సైన్యంలో చేరారు. అథ్లెటిక్స్‌లో నిరంతర మంచి ప్రదర్శన కారణంగా 2018లో అర్జున అవార్డుతో సత్కారం పొందారు.. ఆ తర్వాత మూడేళ్లకు ఆయన టోక్యో ఒలింపిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ ఒక్క విజయంతో ఆయన భారతదేశంలోని లక్షలాది మంది యువతకు స్ఫూర్తినిచ్చారు. 2021లో ఆయనకు ఖేల్ రత్న అవార్డు లభించింది. నీరజ్ చోప్రా భారత అథ్లెటిక్స్‌కు చేసిన కృషి అసమానమైనది. 2022లో ఆయనకు పరమ విశిష్ట సేవా పతకం లభించింది, ఇది భారత సైన్యం ద్వారా అందించబడే అత్యున్నత గౌరవం. ఈ అన్ని విజయాల మధ్య నీరజ్ చోప్రా కారణంగా భారతదేశంలో అథ్లెటిక్స్ మరియు జావెలిన్ త్రో ఒక కొత్త క్రీడా తరంగాన్ని సృష్టించాయి. ఆయన విజయం అనేక మంది యువతకు ఈ క్రీడను ఎంచుకోవడానికి ప్రేరణగా నిలిచింది. జావెలిన్ త్రోలో నిరంతరం లభిస్తున్న విజయాల ఆధారంగా ఆయనకు 2022లో సుబేదార్ మేజర్ పదవికి పదోన్నతి లభించింది. అదే సంవత్సరంలో ఆయనకు భారతదేశ నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీ అవార్డుతో సత్కరించబడ్డారు. నీరజ్ చోప్రా చివరిసారిగా ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడ్డారు, అక్కడ ఆయన ఎనిమిదవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆయన ప్రదర్శన ఎప్పుడూ దేశానికి గర్వకారణంగా నిలుస్తుంది.

# స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు

**ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించే పని చేయాలనేది మా లక్ష్యం ప్రభుత్వ లక్ష్యం**

**ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతున్నారు చదువు చెబుతున్నారనే టాక్ సమాజంలో రావాలి**

**ప్రభుత్వ బడుల లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది... విద్యార్థులకు న్యాయమైన విద్యను బోధించే బాధ్యత ఉపాధ్యాయులది**

**..... నాంపల్లి మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

నాంపల్లి అక్షర కలం

విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యను బోధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఈరోజు నాంపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు... ఈ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




గారితో కలిసి గౌరవ మునుగోలు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు హాజరయ్యారు.. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు...

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్...**

తల్లిదండ్రుల తర్వాత గురువే దైవంతో సమానం స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు ప్రతి మనిషికి అన్నింటికంటే ముఖ్యమైనది విద్య మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తి దొంగిలించబడుతుంది కానీ విద్యతో సముపార్జించిన జ్ఞానం తరగనిది ఎవరు దొంగిలించలేనిది పిల్ల చదువు మీద ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిన అది తక్కువే మునుగోడు నియోజకవర్గంలో 330 పాఠశాలలు ఉంటే వాటిలో 10 వేల మంది స్టూడెంట్స్ లేరు.. సగటును ఒక పాఠశాల 30 నుండి 35 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యపై ప్రజలకు నమ్మకం కలగాలి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలనేది నా ముందున్న లక్ష్యం మొదటగా అన్ని మండల కేంద్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ బడులను నిర్మించబోతున్నాం ప్రభుత్వ బడుల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న మునుగోడు నియోజకవర్గంలో తీసుకుంటున్న నిర్ణయాలే రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలుగా మారుతున్నాయి మునుగోడు మోడలే ఫ్యూచర్ తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. ఆ విధంగా ఆలోచన చేస్తున్నాం ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించేలా పనిచేయాలనేదే మా లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యం పేద ప్రజలకు సర్వీస్ చేయాలంటే ఉపాధ్యాయులు కూడా సహకరించాలి ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తమ సొంత పిల్లలలాగా బావించి నాణ్యమైన విద్యను అందించాలి ప్రభుత్వ బడులు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించే బాధ్యత ఉపాధ్యాయులది ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతున్నారు చదువు చెప్తున్నారనే టాక్ సమాజంలో రావాలి మునుగోడు నియోజకవర్గంని రోల్ మోడల్ గా తీర్చిదిద్దే విషయంలో నాతోపాటు ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కావాలి విద్య వైద్యం అనేవి రెండు కండ్ల లాంటివి అని అన్నారు.

## కళాశాలలో సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

నాంపల్లి: అక్షర కలం

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న , కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ నెళికంటి సత్యం కు వినతిపత్రం అందజేశారు. శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నాంపల్లికి వచ్చిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసి ..వారు సమస్యలను విన్నవించారు. కళాశాలలో అదనపు తరగతి గదులు, నీటి శుద్ధి ప్లాంట్ ప్రహరి నిర్మాణం కోసం సహకరించాలని వారు కోరారు... ఈ విషయమై ఆయన స్పందిస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు సహకరిస్తామన్నారు.... నాంపల్లిలో వివిధ రకాల విద్యాలయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న ,అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు. శిరీష, బ్రహ్మాచారి,మహేష్ రెడ్డి, లోకేష్ కుమార్, మధుసూదన్, సృజన్ కుమార్, రజియా బేగం శివ పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు.... ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి..

నర్సాపూర్ , అక్టోబర్ 25 ( అక్షర కలం):-





దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి రైతుల కు సూచించారు. శనివారం హత్నూర మండలంలోని కాసాల, హత్నూర,పణ్యాల, నవాబుపేట , కొన్యాల, చీక్ మద్దూరు, లింగాపూర్ , గోవింద్రాజ్ పల్లి , సిరిపురం, నాగుల్ దేవ్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ లలో వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఎమ్మెల్యే సునితారెడ్డి హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర ను పొందాలన్నారు ,రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ట్రాన్స్పోర్టు ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలన్నారు,కేంద్రం వద్ద సంచులు , సుతిల్లు,మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు,కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, వావిలాల నర్సింలు , మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, దామోదర్ రెడ్డి , మాయిని శ్రీకాంత్ ,వీరేందర్, గొల్ల కృష్ణ, మధు, కిషోర్ ,సురేష్ గౌడ్ , మేఘమాల,మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి , ఆజ్మత్ అలీ , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:

జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహశీల్దార్లు, సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. మండలాల వారీగా కాడాస్ట్రాల్ మ్యాప్ లను నిర్వహించాలని, ప్రభుత్వం ఇచ్చిన నమూనా 1 నుంచి 6 వరకు సిద్ధం చేయాలని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ మొదట ప్రభుత్వ భూమిని సర్వే చేస్తారని తెలిపారు. ఇనాం, అసైన్డ్, లావుని పట్టా ఇతర ప్రభుత్వ భూములను నిర్ధారించాలని, అటవీ భూములను సర్వే నుంచి మినహాయించాలని తెలిపారు. 6 మండలాల్లో పైలట్ సర్వే, 9 మండలాలలో 9 ప్రభుత్వ సర్వేయర్లు, ప్రతి మండలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్ల 6 మంది సభ్యుల బృందం తమ పరిధిలోని గ్రామాలలో ఖచ్చితమైన సర్వే చేయాలని తెలిపారు. అనధికారిక నిర్మాణాలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని తెలిపారు. సర్వేకు అవసరమైన సామాగ్రి సమకూర్చడం జరుగుతుందని, ముందుగా గ్రామాలలో సర్వే పూర్తి చేసిన తర్వాత సెమి అర్బన్, అర్బన్ ప్రాంతాలలో నిర్వహించాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. 2002, 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఎ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో





లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశల వారీగా సమర్థవంతంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏసిబి కి చిక్కిన జిల్లా సహకార శాఖ అధికారి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ఓ అవినీతి అధికారి ఏసీబీకి చిక్కారు. శనివారం రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ జిల్లా కో-ఆపరేటివ్ అధికారి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్ డిసిఓ రాథోడ్ బిక్కు నాయక్ జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఇక్బాల్ అహ్మద్ నగర్ లో గల తన నివాసంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు పిఏసిఎస్ కార్యదర్శి జక్కుల వెంకటేశం గౌడ్ 2024లో సస్పెండ్ కాగా, అతని సస్పెండ్ ఎత్తివేత, వేతనాల విషయానికి సంబంధించి రాథోడ్ 10 లక్షల రూపాయలు డిమాండ్ చేసి, 5 లక్షల రూపాయలు చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. ఈవిషయమై బాధితుడు ఏసిబి ని ఆశ్రయించడంతో, తొలి విడతగా రెండు లక్షల రూపాయలు డబ్బులు రాథోడ్ నివాసంలో బాధితుడు ఇస్తుండగా ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పీ మధు తన సిబ్బందితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈమేరకు ఏసిబి డీఎస్పీ మధు ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతోంది.

## 28న చెన్నూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**- సిపిఎం చెన్నూర్ మండల కార్యదర్శి బొడెంకి చందు**



చెన్నూరు అక్టోబర్ 25 అక్షర కలం ప్రతినిధి:-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి, రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని సిపిఎం పార్టీ చెన్నూరు మండల కార్యదర్శి బొడెంకి చందు డిమాండ్ చేశారు. శనివారం చెన్నూరు పట్టణంలో నిర్వహించిన సిపిఎం పార్టీ చెన్నూరు సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ అక్టోబర్ 28న చెన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ శ్రేణులు, బిసి సంఘాలు, సామాజిక సంఘాలు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉమారాణి, సమ్మక్క, నగేష్ ,చంద్రన్న, కృష్ణమాచారి, రమాదేవి లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పైళ్ళ గణపతి రెడ్డి

వలిగొండ అక్టోబర్ 25 అక్షరకలం

:తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలు మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో నిర్వహించగా,ఈ మహాసభల్లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పైళ్ళ గణపతి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా గణపతి రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామ పంచాయతీలో కారోబారుగా పనిచేస్తున్న నాకు



గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా గుర్తించినందున గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల కోసం భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామన్నారు.అదే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలనీ వేతనాల బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేందుకు పోరాటాల నిర్వహిస్తామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల కోసం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు

## లోతుకుంట ఆదర్శ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలి


**ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలి**

వలిగొండ అక్టోబర్ 25 అక్షరకలం:



వలిగొండ మండల కేంద్రంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ ఆదర్శ పాఠశాలలోని బాలికల సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినిల సమస్యలు పరిష్కరించాలన్నారు.హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలని,అదేవిధంగా హాస్టల్ ఇన్చార్జిగా ఉన్న ఎస్ఓ దుర్గపై చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంరక్షణగా ఉండాల్సిన ఎస్ఓ హాస్టల్ కి ఒక్కసారి సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం లేదన్నారు.హాస్టల్లో విద్యార్థులకు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పరిస్థితి ఉందని,వెంటనే జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి జోక్యం చేసుకొని,పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా హాస్టల్లో వార్డెన్ పోస్ట్ ఖాళీగా ఉండటం వలన విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి ఎవరు లేక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వార్డెన్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుగ్గ ఉదయ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికల్లో ఇష్టారీతిన డబ్బులు వసూలు....




నల్గొండ,అక్షర కలం

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో గల స్మశాన వాటికల్లో ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి కంప్లైంట్స్ వస్తున్న నేపథ్యంలో పురపాలక సంఘ పరిధిలోని కాటికాపరులతో మున్సిపల్ కమిషనర్ గారు మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారితో ప్రజల నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేయవద్దని మరియు అలా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు మరియు స్మశాన వాటికలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా కూడా కమిషనర్ గారి దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ మీటింగ్ లో వారితో కమిషనర్ గారితో పాటు సానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్ గారు మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి గారు కూడా పాల్గొనడం జరిగింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## ఏంటి.. శర్వానంద్ ఇలా మారిపోయాడు.. న్యూ లుక్ చూసి ఫ్యాన్స్ షాక్

యంగ్ హీరో శర్వానంద్ తన కెరీర్‌లో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు. ఫ్యామిలీ, యూత్‌ఫుల్ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఇటీవల 'మనమే' సినిమాతో ప్రేక్షకులని పలకరించాడు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో హిట్ కాలేదు. ఇప్పుడు బౌన్స్ బ్యాక్ అవ్వాలని శర్వా ఫోకస్ పెట్టాడు. దీపావళి సందర్భంగా విడుదలైన తన కొత్త సినిమా 'బైకర్' టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి అభిలాష్ కన్కరా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో శర్వానంద్ ప్రొఫెషనల్ మోటార్‌సైకిల్ రేసర్‌గా కనిపించబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నిజంగా ప్రశంసనీయమైంది. ఇటీవల విడుదలైన ఫోటోషూట్ చిత్రాల్లో షర్ట్‌లెస్‌గా కనిపించిన శర్వా తన సిక్స్‌ప్యాక్ యాబ్స్‌తో అందరినీ షాక్‌కు గురి చేశాడు. సాధారణంగా "చాకొలేట్ బాయ్" ఇమేజ్‌తో ఉండే శర్వా, ఈసారి మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌తో కొత్త ఇంప్రెషన్ సృష్టించాడు. ఫ్యాన్స్ సోషల్ మీడియాలో "శర్వా లుక్ మైండ్ బ్లోయింగ్!", "అనుకోని ట్రాన్స్‌ఫర్మేషన్!" అంటూ కామెంట్స్‌తో ముంచెత్తుతున్నారు.



## నాకో బ్యాడ్ హాబిట్ ఉంది!

దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఏం చేసినా సంచలనమే. 'అర్జున్ రెడ్డి' 'యానిమల్' చిత్రాలతో ఫిల్మ్‌మేకింగ్, స్టోరీ ప్రజెంటేషన్ పరంగా కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆయన తాజా చిత్రాల సంగతులతో పాటు కొత్త పోస్టర్స్ అభిమానుల్ని అలరించాయి. సౌండ్‌స్టోరీ పేరుతో 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన ఓ ఆడియో క్లిప్‌ని రిలీజ్ చేశారు. ఇందులో కేవలం సంభాషణల ద్వారానే కథాంశం గురించి బేసిక్ డిటేయిల్స్ అందించే ప్రయత్నం చేశారు. ప్రభాస్, ప్రకాష్‌రాజ్ మధ్య చోటుచేసుకునే ఇంటెన్స్ డైలాగ్ వార్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఆడియో క్లిప్‌లోని సంభాషణలను బట్టి ఈ సినిమాలో ప్రభాస్ ఐపీఎస్ ఆఫీసర్ అని అర్థమవుతున్నది.





## శ్రీలంకలో 'పెద్ది' సందడి

రామ్‌చరణ్ తాజా చిత్రం 'పెద్ది' ఫస్ట్ గ్లింప్స్‌తోనే సినీ ప్రేమికుల్లో ఆసక్తినిరేకెత్తించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ మేకోవర్, ఆయన రగ్గడ్ లుక్స్ అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేశాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం శ్రీలంకకు పయనమైంది. అక్కడ ఓ పాటతో పాటు కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఆటకూలీగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన జాన్వీకపూర్ సందడి చేయనుంది. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

## సౌండ్ కంట్రోల్లో పెట్టుకో..

'సౌండ్ కంట్రోల్లో పెట్టుకో.. ఏ సౌండ్‌కి నవ్వుతానో.. ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలీదు కొడకా.. ఊహకు కూడా అందదూ%౯%' శుక్రవారం విడుదలైన 'అఖండ2 : తాండవం' గ్లింప్స్‌లో బాలకృష్ణ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ ఇది. ఈ గ్లింప్స్ మొదలవ్వడమే యాక్షన్ మోడ్‌లో మొదలైంది. వందలాది రౌడీల మధ్య ఒక్కడే బాలయ్య నిలబడి ఉన్నాడు.. అందర్నీ ఒక్కడే ఒంటిచేత్తో మట్టికరిపిస్తున్నాడు. కట్ చేస్తే.. ఆ గూండా నాయకుడికి వార్నింగ్ ఇస్తూ పై డైలాగ్‌ని తనదైన ట్కస్టైల్‌లో ఎమోషనల్‌గా చెప్పేశారు బాలకృష్ణ. వార్నింగ్ ఇస్తుండగా.. వెనుక నుంచి గుర్రాలతో అటాక్ చేయబోగా.. సడెన్‌గా వెనక్కి తిరిగారు బాలయ్య.. అంతే.. గుర్రాలు బెదిరిపోయాయి.. అడుగడుగునా బోయపాటి శ్రీను మేకింగ్ ట్కస్టైల్ కొట్టొచ్చినట్టు ఈ గ్లింప్స్‌లో కనిపించింది.



## ఇంతకు మించిన వార్త లేదా?

అగ్ర కథానాయిక తాప్సీ తన వైవాహిక జీవితం గురించి ఇప్పటివరకు ఎక్కడా మాట్లాడలేదు. గతకొంతకాలంగా మీడియాకు కాస్త దూరంగా ఉంటూ సినిమాల మీదనే దృష్టి పెడుతున్నదీ భామ. 2023లో డెన్మార్క్‌కు చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. విరామ సమయాల్లో తన అత్తామామలను కలిసేందుకు డెన్మార్క్ వెళ్లివస్తుంటుంది తాప్సీ. ఈ నేపథ్యంలో ఆమె డెన్మార్క్‌కు మకాం మార్చిందని, కేవలం షూటింగ్ సమయాల్లోనే ముంబయికి వస్తున్నదని కొన్ని ఆంగ్ల పత్రికల్లో కథనాలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది తాప్సీ. తాను డెన్మార్క్‌కు షిఫ్ట్ అయినట్లు ఓ ఆంగ్లపత్రిక రాసిన వార్తను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ సెటైరికల్‌గా రియాక్ట్ అయింది. 'ఈ పత్రిక వారికి ఇంతకు మించిన సెన్సేషనల్ వార్త దొరకలేదు కావొచ్చు. ఏదైనా వార్త రాసేముందు కొంచెం పరిశోధన చేయండి. మీకో విషయం చెప్పాలి%౯% ముంబయిలోని ఈ చల్లటి వాతావరణంలో దోశ తింటూ నేను ఈ వార్తను చదువుతున్నా' అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేసింది. ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో గాంధారి, ఓ లడ్‌కీ హై కహాన్ చిత్రాల్లో నటిస్తున్నది.



# నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**– 30 ద్విచక్ర వాహనాలు సీజ్, 29.10 మీటర్ల అక్రమ మద్యం పట్టివేత..సిఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 25 అక్షర కలం ప్రతినిధి:–**



పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్, అంగడి బజార్ ఏరియాలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి సర్కిల్ సబ్–ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో కలిసి శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి, ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సరైన వాహన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా, ఒక బెల్ట్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 29.10 లీటర్ల లిక్కర్‌ను(19,897/– రూపాయల విలువగల) స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నాయనే అనుమానం ఉన్న ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. ఏమైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్కి కాల్ సీఐ శశిధర్ రెడ్డి సూచించారు. ప్రజలు సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, దేవపూర్ ఎస్సై గంగారం, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్**



**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 25:**

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎన్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలంలోని పులిమడుగు గ్రామాన్ని ఆయన పులిమడుగు గ్రామ కార్యదర్శి సురేష్ తో కలిసి సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజేశ్వర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ, గ్రామాల్లో జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, నర్సరీలో మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు వీరేందర్, రాజేష్, రమేష్, సురేష్, ఉపాధి హామీ పథకం ఈసీ మధు, టిఏ లు రాజన్న, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈద లింగయ్య, సత్యనారాయణ, రాజేందర్ లు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు నిర్వహించకుండా యాజమాన్యం కాలయాపన

**ఎస్సిడబ్ల్యూఎస్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ**

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 25:**

సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి గత ఆరు నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకుండా మెడికల్ విజిలెన్స్ పేరిట కాలయాపన చేస్తుందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేయడంతో పాటు గతంలో జరిగిన మెడికల్ బోర్డులో మెడికల్ అన్ ఫిట్ అయ్యి ఉద్యోగం చేయడానికి సిద్ధంగా కార్మికుల వారసులకు నేటికీ పోస్టింగ్ ఇవ్వకుండా వారిని మానసికంగా, ఆర్థికంగా నష్టపరుస్తున్నారని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గతంలో జరిగిన మెడికల్ బోర్డులో మెడికల్ ఇన్వాలిడేషన్ వారి కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మెడికల్ అండ్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు ఒప్పందం ప్రకారం సూటబుల్ జాబ్ ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అవసరమైతే సమ్మెకు సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, జాయింట్ కార్యదర్శి శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి పి బానయ్య, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు ఈ రాజేశ్వర్ రావు, జెట్టి మల్లయ్య, యాదవ్ లు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు...

**–ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి..**

**చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి...**

**కార్యదర్శి ప్రమీల,**

**సీసీ బాబు, హెచ్ఎం రవీందర్...**





నర్సంపేట డివిజన్, అక్టోబర్25(అక్షర కలం) ప్రతినిధి : చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో శనివారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలని, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరలపై అవగాహన పొంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ... గ్రామాలలో యువకులతో పాటు సెల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు పలు సందర్భాల్లో వాళ్లకు తెలియకుండానే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత విషయాలు పంపిస్తున్నారని, వాట్సాప్ లో వచ్చే లింకులను నొక్కడం ద్వారా ఫోన్ హ్యాక్ కావడం కొన్ని సందర్భాల్లో డబ్బులు సైతం ప్రజలు పోగొట్టుకుంటున్నారని, ఇటీవల కాలంలో గ్రామంలో ఆన్లైన్లో షాపింగ్ పేరుతో ఒకరు డబ్బులు సైతం పోగొట్టుకున్న విషయాన్ని గుర్తు చేసి సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ... సెల్ ఫోన్ లో బెట్టింగ్ యాప్లు, వీడియో గేమ్లు, ఇతర మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి విద్యార్థులను యువకులను ఆకర్షించి క్రమ క్రమంగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారనీ కావున తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉంచి చదువుపై దృష్టి సాధించేలా సహకరించాలని కోరారు. చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ... ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ ల పేరుతో అమాయకమైన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలు కాచేస్తున్నారని, కావున ప్రజలు గమనించి ఇలాంటి సందర్భాల్లో మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్, వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతూ... అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ–వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి – ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సి.ఎ.లు హైమ, రమేష్, సుజాత, సంఘాల అధ్యక్షులు పుష్ప, సుజాత, శాంత కుమారి, వ్యవసాయ అధికారి శశి కుమార్, మినీ బ్యాంక్ నిర్వాహకురాలు మమత, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, మధు, మహిళా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం..

**– ఏక్ భారత్, శ్రేష్టభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి...**

**– సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం...**

**– మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు...**




**మెదక్, అక్టోబర్ 25 (అక్షరకలం):–**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్– మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి,యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువతి,యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచర , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు నిరంతర విద్యార్థులు :

**నల్లగొండ అక్షరకలం**

నిరంతర పఠనం తోనే న్యాయవాదులు కేసులను సరిగా నిర్వహించగలుగుతారని వరంగల్ సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు చట్టాలపట్ల అవగాహనా పెంచేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ఆర్ట్ అఫ్ క్రాస్ ఎక్సమినేషన్ మరియు భారతీయ సాక్ష్య అధినియం పై అవగాహన కల్పించారు. మారుతున్న చట్టాలపట్ల న్యాయవాదులు అబగాహన పెంచుకోవాలని సూచించారు. అదేవిదంగా హై కోర్ట్ న్యాయవాది బి. భరత్ ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి న్యాయవాదులు మంచి ఫలితాలు పొందవచ న్నారు. నల్లగొండ బార్ అసోసియేషన్ మరియు ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షుడు అయిన కట్టా అనంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ కార్యదర్శి మంద నగేష్, ఐ ఏ యల్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్స జనార్దన్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ రావు, గుండె వెంకటేశ్వర్లు, మల్లేపల్లి అది రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి. జవహర్లల్, జి. వెనత రమణా రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది నాంపల్లి నర్సింహా, ఐ ఏ యల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకన్న, అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.



# పర్యావరణం యొక్క ఆవశ్యకత పై విద్యార్థులకు అవగాహన



**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 25 అక్షర కలం ప్రతినిధి:–**

మందమర్రి సింగరేణి హై స్కూల్ ను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తో కలిసి ఎస్ సి సి ఎల్ జి.ఎం ఎడ్యుకేషన్ కొత్తగూడెం వెంకటాచారి శనివారం సింగరేణి పాఠశాలను సందర్శించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు పర్యావరణం యొక్క ఆవశ్యకత పై సందేశం ఇచ్చారు. అనంతరం పాఠశాలను, రికార్డులను తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి అలాగే పరీక్షలలో మంచి మార్కులు ఎలా సాధించాలి, ఏ విధంగా ప్రయోజకులు కావాలి అనే అంశంపై పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్, ఎస్టేట్స్ ఆఫీసర్ నవనీత, డి.వై.పి.ఎం ఆసిఫ్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ జే.పురుషోత్తం ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ అక్షర కలం**

శనివారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇంకా బ్యాంకు




గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు తక్షణమే బ్యాంకు గారెంటీలు సమర్పించాలని కోరారు. ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానకాలం ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు వారి మిల్లులలో దించుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని చెప్పారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలు, పంట మీద దాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉన్నందున నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దించుకోవడంలో జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకొని రైతులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అవంతిపురంలోని సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాక బాయిల్డ్ రైసు, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్ ఓనర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.



మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ బాబి, అధికారులు, మిల్లర్లు ఉన్నారు .

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి...

. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న అదనపు కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు, తహసిల్దార్లు అరుణ, శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, అధికారులు, పాల్గొన్నారు.




# తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

సంచలనాత్మక కథనాలకు కేరాఫ్...

వెల్లువెత్తుతున్న అభినందనలు...

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ జాతీయ కవి సమ్మేళనం తెలుగు మాతృశ్రీ సేవా అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ, సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల అక్టోబర్ 26 ఆదివారం రోజున ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయం బస్ డిపో రోడ్డులో జరిగే జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.వి.రత్నం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆయనకు ప్రధానం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో జాతీయ కవి సమ్మేళనం నిర్వహించబడును. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచలనాత్మక కథనాలను ఆయన అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం ఆయన లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా ఆయన ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.



# బానోత్ కిషన్ నాయక్ ను తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్ గా నియమించిన కల్వకుంట్ల కవిత .

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రంలోని , అన్ని జిల్లాల అనుబంధ విభాగాల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం హైదరాబాద్ లో ప్రకటించారు . ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ నూతనంగా నియమితులైన బాధ్యులు సంస్థ ఆశయాలు, లక్ష్యాల సాధన కోసం అంకితభావంతో మరియు సేవా దృక్పథంతో పనిచేయాలని ఆమె సూచించారు. నూతన నియామకాలు 2025 అక్టోబర్ 24వ తేదీ శుక్రవారం నుండి అమల్లోకి వస్తాయని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వాసి బానోత్ కిషన్ నాయక్ ని, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్ గా నియమిస్తూ, నియామక పత్రం అందజేసారు. కల్వకుంట్ల కవిత కొత్త బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తనను తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా మరియు ఎస్టి వింగ్ కో ఆర్డినేటర్ గా నియమించినందుకు, ధన్యవాదాలు తెలియజేస్తూ, తనకు ఇంత పెద్ద బాధ్యత అప్ప చెప్పినందుకు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు తీర్చుటలో ముందుంటానని, సభాముఖంగా తెలియజేసారు .



# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఎ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఎ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఎ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎఈఆర్ఓ ల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓ లు బిఎల్ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బిఎల్ఓ లు, బిఎల్ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఎ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి ఎ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ శ్రీనివాసరావు, సంబంధిత అధికారుల పాల్గొన్నారు.







# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా..

## మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని న్యాయమూర్తి తీర్పు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన ఏడుగురికి శనివారం ఖమ్మం స్పెషల్ మొబైల్ కోర్టు జడ్జి శ్రీమతి బక్కెర నాగలక్ష్మి ముందు హాజరుపరిచినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గౌరవ న్యాయమూర్తి ఏడుగురికి రెండు వేల చొప్పున జరిమానా విధించడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన మందుబాబులు రెండు రోజుల పాటు ట్రాఫిక్ పోలీసులకు సహాయంగా నగరంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ కమ్యూనిటీ సేవ చేయాలని తీర్పు వెల్లడించారని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుక

**అక్షర కలం/భద్రాచలం**



భద్రాచలంలోశనివారంనాగులచవితిని భక్తులు వైభవంగానిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు, చిన్నారులు పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేసి పుట్టలో పాలు పోసి వారి అలాగేసుబ్ర హ్మణ్యస్వావి ఆలయాలుబ క్తులతోకిటకిట లాడాయి. మహిళ లుభక్తిశ్రద్ధలతోపూజ లునిర్వహించుకున్నారు. ఆశ్లేష, ఆరుద్ర, మూల, పూర్వాభాద్ర, పూర్వాషాడ,అనుఈఐదునక్షత్రములు సర్పనక్షత్రములు. సర్పముఅనగా కదిలేది,పాకేది. నాగములోన,ఎప్పుడూ కదులుతూ ఉండేదని అర్థం. క్షణం కూడా ఆగకుండా అతివేగంగా వెళ్ళేదాన్ని 'నాగము' అంటారు. వృశ్చిక రాశిలో వచ్చే జ్యేష్ఠ నక్షత్రాన్ని సర్ప నక్షత్రం అంటారు. ఈ నక్షత్రంలో సూర్యుడు సరిగ్గా కార్తీక శుద్ధ చవితి నాడు ప్రవేశిస్తాడు. ఇలా ప్రవేశించిన రోజుని నాగుల చవితి అంటారు. కార్తీక మాసం మొదటి వారంలో వచ్చే ఈ నాగుల చవితివేడుకనుహిందూసంప్రదాలతో క్రమం తప్పకుండ ప్రతిఏడాదిభక్తులు నిర్వహిస్తారు. భద్రాచలంలోని పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించి భక్తులు పుట్టలో పాలు పోసుకోవడం ఈ సంవత్సరం మొత్తం ఎటువంటి ఆపదలు రాకుండా కుటుంబం మొత్తం సుఖ సంతోషాలతో ఉండాలనిభక్తులు భక్తిశ్రద్ధలతోమొక్కలు తీర్చుకుంటారు.

# అక్రమ సిండికేట్ వ్యాపారం ..అన్నం సత్తిబాబు

**అక్షర కలం /భద్రాచలం**



స్థానిక భద్రాచలం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారికి భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండ్ క్యాప్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులకు అనుమతి మరియు సిండికేట్ అనుమతి మరియు భద్రాచల పట్టణంలో నివసిస్తున్న వికలాంగులకు రోడ్లపై రక్షణ కరువైందని అంశాలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి అన్నం సత్తిబాబు, ఉపాధ్యక్షులు క్రిష్ణ శ్రీనివాస రావు వాల్మీకి లు మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులకు, సిండికేట్ వ్యవస్థకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారుల పూర్తి అండదండలు ఉన్నాయని అన్నారు. మద్యం టెండర్లు ముగిసిన విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించుకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చినట్లు కనిపిస్తుందని, వికలాంగులు రోడ్లపై వెళ్లాలంటే భయమేస్తుందని, కల్తీ అక్రమ మద్యం తాగి యాక్సిడెంట్లు చేస్తున్నారని, మధ్యమధ్యలో దార్లు దుర్భాసలాడుతూ మానసిక ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అక్రమ మద్యం సిండికేట్ నిర్వాహకులు గుడి బడి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ మద్యాన్ని అందించడంతో మద్యం ప్రియులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ దౌర్జన్యాలకు దోపిడీలకు యాక్సిడెంట్లకు కారణమవుతున్నారని అన్నారు. అక్రమం మద్యం సిండికేట్ వ్యవహారంపై ఎన్నిసార్లు దరఖాసిద్దామని వెళ్లిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడం జరుగుతుందని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలడిగిన ఇవ్వకుండా అక్రమ సిండికేట్ వ్యాపారానికి ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు మగ్గు కాస్తున్నారని అన్నారు. మద్యం షాపుల టెండర్ నిర్వహణలో సిండికేట్ వ్యాపారస్తులకు అనుకూలంగానే ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రొఫెషన్ ఎక్సైజ్ జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ మద్యం సిండికేట్ వ్యాపారస్తులకు అండగా ఉన్న భద్రాచలం ప్రొహిబిషన్ ఎక్సైజ్ హౌస్ అధికారిని సస్పెండ్ చేసి వీధి వీధికి ఏర్పాటుచేసిన బెల్ట్ షాపులను నివారించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో భద్రాద్రి ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కూటుకూరి సాయి రామ్, లక్ష్మీనారాయణ, కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, బుద్ధా శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై (సిపిఐ.ఎం.) సమరభేరి..గడ్డం స్వామి ..

**అక్షర కలం/ భద్రాచలం**

అశోక్ నగర్ కొత్త కాలనీ నివాస ప్రాంతాలలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి ఉన్నాయని స్థానిక సమస్యలను అధికారులు సకాలంలో పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింప చేస్తామని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి హెచ్చరించారు. సిపిఐ ఎం మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎనిమిదవ ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో సమస్యలపై సమరభేరి పేరుతో సిపిఐ ఎం పాదయాత్ర నిర్వహించింది ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రారంభ ఉపన్యాసం చేశారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో పారిశుధ్యం పడకేసిందని ఎక్కడి సమస్యలు ఒక్కడే పేరుకు పోయి ఉన్నాయని విమర్శించారు. ఈనెల ఇరవై ఐదు నుండి మాస్ లైన్ కార్యక్రమంలో భాగంగా సమస్యల అధ్యయన యాత్రలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫారములు రోడ్లపైకి మురుగునీరు పాదయాత్ర రథసారథి ఎర్రంశెట్టి వెంకట రామారావు కొత్త కాలనీలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫారంలో కేవలం నాలుగడుగు ఎత్తులోనే ఏర్పాటు చేయడం వల్ల అత్యంత ప్రమాదకరంగా తయారైందని కనీసం ఏడు అడుగుల పైనే దిమ్మను నిర్మించి ట్రాన్స్ఫారాలను అమర్చాలని డిమాండ్ చేశారు. కాలనీలో సైడ్ డ్రైన్లు పూడిక తీయక




మురుగునీరు రోడ్డు మీదకి వచ్చి దోమలు సైరా విహారం చేస్తున్నాయని అనేక ఇళ్లలో జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అధికారులు నివాస ప్రాంతాలలో పర్యటనలు చేయడం ఎప్పుడో మర్చిపోయారని కేవలం ఆఫీసులలో ఏసీ గదులకే పరిమితమైతే ప్రజా సమస్యలు ఎలా కనిపిస్తాయని ఆయన ప్రశ్నించారు. కొత్త కాలనీలో విద్యుత్ సమస్య కూడా తీవ్రంగా ఉందని పెరుగుతున్న నివాస గృహాలకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈనెల ముప్పై ఒకటో తారీకు లోపు అశోక్ నగర్ కొత్త కాలనీలో గ్రామపంచాయతీ విద్యుత్ అధికారులు పర్యటనలు నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోతే సిపిఐఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి పాలనను స్పందింప చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో నిజాయితీపరులను గెలిపించండిమాజీ ప్రజాప్రతినిధులు బండారు శరత్ బాబు,గజ్జల బాబు, గజ్జల కృపావతి,కొత్త కాలనీ అభివృద్ధి కేవలం సిపిఐ ఎం ప్రజా ప్రతినిధుల హయాంలోనే జరిగిందని సెవెంత్ సెగ్మెంట్ ఎంపీటీసీగా గజ్జల కృపావతి హయాంలో గోదారి మంచినీటి పంపులు ఏర్పాటు చేశామని నిస్వార్థంగా ప్రజాసేవకే జీవితాలను అంకితం చేసే సిపిఐఎం అభ్యర్థులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవాలని మాజీ ప్రజాప్రతినిధులు బండారు శరత్ బాబు, గజ్జల కృపావతి, లు కోరారు. సమస్యల సమరభేరి పాదయాత్రలో భాగంగా కొత్త కాలనీ పెద్ద వాటర్ ట్యాంక్ సెంటర్లో అమరజీవి తోటకూర సైదయ్య స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం శరత్ బాబు కృపావతీలు మాట్లాడుతూ రెండు వేల పదమూడు గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఐఎం తరపున గెలిచిన నలుగురు వార్డు మెంబర్లు ఏ ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా నిస్వార్థ పాలన అందించారని గుర్తు చేశారు. జడ్పిటిసి ప్రభావతి ఎంపీటీసీగా గజ్జల కృపావతి భద్రాచలం పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ నిధులను కేటాయించారని అన్నారు. ఎనిమిదవ సెగ్మెంట్ సమగ్ర అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా సిపిఐఎం అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఈ పాదయాత్ర స్పందన చూస్తుంటే కొత్త కాలనీలో ఎర్రజెండా రెపరెపలాడటం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. సమస్యలను అధ్యయనం చేస్తూ అధికారులను ప్రశ్నిస్తూ సాగిన పాదయాత్ర కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఆ సమస్యకు గల సంబంధిత అధికారులను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశ్నిస్తూ సిపిఐ ఎం సమరభేరి పాదయాత్ర కొనసాగింది. ఉదయం తొమ్మిది గంటలకు కరకట్ట ప్రాంతం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర ప్రతి వీధిని సందర్శించి ప్రతి సమస్యపై చర్చించి స్థానికులతో మాట్లాడుతూ కొనసాగింది. ఎర్ర చీరలు ఎర్ర చొక్కా ల తో ప్రతి ఒక్కరి చేతిలో ఎర్రజెండాను పట్టి సమస్యల పరిష్కారం కోసం నినాదాలు చేస్తూ సాగిన ఈ పాదయాత్ర కార్యకర్తల్లో నూతన జోష్ నింపింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, ఉస్తేల జ్యోతి, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య,ఐద్వా నాయకులు తోకల గౌతమి, కుంజా విజయ, సోయం జోగారావు, శాఖ కార్యదర్శిలు గోవర్ధన, ఝాన్సీ, చెన్నూరి వెంకటరమణ, ఎర్రంశెట్టి పూర్ణిమ, స్థానిక నాయకులు అన్నం రమాదేవి, ఇల్లా అలివేణి, పి జయ, సత్యవతి, హైమావతి, రమణ, కళావతి, రాము, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు




# నేడు కొల్లంపల్లి ఖతార్ హుసేని 551 వ గంధ మహోత్సవాలు.

**– పేట నియోజకవర్గం ఎమ్మెల్యేకు ఆహ్వానం.**

**కొల్లంపల్లి గ్రామంలో పీఠాధిపతి సొంత గృహం దగ్గర కార్యక్రమం నిర్వహించబడును.**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ , 25.**



నారాయణపేట జిల్లాలోని కొల్లంపల్లి గ్రామంలో వెలిసిన హజరత్ ఖతాల్ హుస్సేని దర్గ 551 వ గంధ మహోత్సవాల కార్యక్రమం ను 26 ఆదివారం నాడు రాత్రి 8 గంటలకు కొల్లంపల్లి గ్రామంలో పీఠాధిపతి సొంత గృహం దగ్గర కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు హజరత్ ఖథాల్ హుసేని పీఠాధిపతులు సయ్యద్ హఫ్ఫీజ్ ఉల్లా ఉసేని తెలిపారు.సోమ వారం ఉదయం దర్గ దగ్గర ఫాతిహా కార్యక్రమం అనంతరం



భక్తులకు ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొల్లంపల్లి గంధపు మహోత్సవ కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన వివరించారు.551 వ గంధపు మహోత్సవాల కార్యక్రమానికి నారాయణపేట జిల్లా లోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం పొందాలని ఆయన కోరారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం ని తెలిపారు.

# పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు





**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి– అక్టోబర్ –25.**

నారాయణపేట జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో అమర వీరుల సంస్మరణ వారోత్సవాల పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి తమ తమ పోలీస్ స్టేషన్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెపిపినారు. విధి నిర్వహణలో దేశం కోసం, రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. వారి సేవలకు గుర్తింపుగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని, అమర వీరులు చూపిన బాటలో నడవాలని ఆయన తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి...

**అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి**

విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం కృషిచేయాలని మండల విద్యాశాఖ అధికారి తరి రాము అన్నారు,శనివారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల (మోడల్ స్కూల్) లో పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపిక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి పెద్దవూర మండల విద్యాశాఖ అధికారి తరి రాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడారు ప్రతి విద్యార్థి విద్యలో తమ లక్ష్య ని సాధన కోసం అలుపెరుగని కృషి చేయాలి,ఈ విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థులు మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలి,పదవ తరగతి మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుంది,పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇతర విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి,మీ తల్లిదండ్రుల ఆశయాలకు ఆదర్శంగా నిలవాలి, ఉపాధ్యాయునికి,పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు, ఉపాధ్యాయులు,రాజబాబు,అంజయ ,విద్యార్థుల పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.







అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి– అక్టోబర్ –25. స్పెషల్ ఇంటెన్సీవ్ రివజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పేట కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణ పేట కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈ వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఆర్డీఓ రామచంద్రనాయక్, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అఖిల ప్రసన్న , రాణి దేవి, పాల్గొన్నారు.

# అక్టోబర్ 27న ఎ4 మద్యం దుకాణాల కేటాయింపు

**జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:**

నూతన మద్యం పాలసీ విధానం 2025– 27 లో భాగంగా అక్టోబర్ 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల పివిఆర్ గార్డెన్స్ లో ఎ4 మద్యం దుకాణాలకు కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు, అదికృత వ్యక్తులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:**



ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో



నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో 129.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో చేర్చాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:**

రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలయ్యేలా కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో శనివారం సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, దేశానికి ప్రధాని బీసీ ని చేశామని గొప్పగా చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం, బీసీల న్యాయమైన డిమాండ్, బీసీ ఆకాంక్షలు, బీసీల ప్రజాస్వామిక వాటాకై ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దానిని పెడచెవిన పెట్టడం బాధాకరమని తెలిపారు. ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను ఐదు రోజుల్లో రాజ్యాంగ సవరణ చేసి, పది శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం, బీసీల పట్ల పక్షపాతాన్ని చూపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన వాటాకై రాజ్యాంగ సవరణ చేసి, 9వ షెడ్యూల్లో చేర్చి, బీసీల పక్షాన నిలబడాలని కోరారు. లేనిపక్షంలో బిజెపి ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్ణ శ్రీధర్, రాష్ట్ర నాయకుడు గజెల్లి వెంకటయ్య, నాయకులు శాఖపూరి భీం సేన్, పంపరి వేణుగోపాల్,



గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నెన్నెల నరసయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చెలగాని సుదర్శన్, నాయకులు శెట్టిపల్లి గట్టయ్య, కీర్తి బిక్షపతి, ధర్మాజీ మల్లేష్, సందనవేణి మల్లేష్, చెలిమల అంజయ్య, గక్కుల సంతోష్, గుమ్ముల లింగయ్య, గాండ్ల రాజకుమార్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు**

**ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 (సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున




భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను 50 వేల మెజార్టీతో గెలిపిస్తాం: ఓయూ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

## నవీన్ యాదవ్ కు మద్దతుగా ఉప ఎన్నికల ప్రచారంలో ఓయూ జేఏసీ

**హైదరాబాద్ అక్షర కలం**




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓయూ జేఏసీ కొత్తపల్లి తిరుపతి మద్దతు ప్రకటించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద చలో జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ కు మద్దతుగా పోస్టులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని అనేక సేవా కార్యక్రమాలు చేశారు 1500 మంది విద్యార్థులకు డీఎస్సీ కోచింగ్ ఉచితంగా ఇప్పించారు అందులో 43 మంది టీచర్ ఉద్యోగాలు పొందారు. 2000 మంది ఆడబిడ్డలకు సీమంతం చేసి బేబీ కిట్లు పంపిణీ చేశారు, వందమందికి వివాహానికి తాళిబొట్లు పంపిణీ చేశారు, ప్రభుత్వ పాఠశాలలో బాత్ రూమ్ మౌలిక సదుపాయాలు కల్పించారు ఇలా అనేక కార్యక్రమాలు నవీన్ యాదవ్ చేపట్టారు. సోషల్ మీడియాలో నవీన్ యాదవ్ రౌడీ అంటూ అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి 2014 కు ముందు నవీన్ యాదవ్ పైన ఎలాంటి కేసులు లేవు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కక్షపూరితంగా నవీన్ యాదవ్ పైన తప్పుడు కేసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఓయూ జేఏసీ నాయకులుగా విజ్ఞప్తి చేస్తున్నాం నవంబర్ 11న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాగంటి రాములు, జేఏసీ సెక్రెటరీ ముక్క రమేష్, జేఏసీ నాయకులు రాజేందర్, అరుణ్, కుమార్ చరణ్, ప్రణయ్, శీను, మహేష్, ప్రణయ్, సంతోష్, మహేందర్, రాంబాబు, పూర్ణచందర్, కుమార్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ లపై ప్రత్యేక చట్టం తేవాలి

**అన్ని రాజకీయ పార్టీలు సహకరిస్తేనే బీసీలకు న్యాయం**

**దీపావళి కానుకగా జీఎస్టీ తగ్గడం హర్షనీయం**

**ధనధాన్య యోజన పథకంలో నారాయణపేట జిల్లా ఉండడం హర్షనీయం**

**హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**



**నారాయణపేట /జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25:**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కోర్టు పరిధిలో ఉన్నందున తాను ఎక్కువగా మాట్లాడలేనని.... కాకపోతే బీసీలకు న్యాయం జరగాలంటే పార్లమెంట్లో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ప్రత్యేక చట్టం తీసుకువస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఓ వేడుకకు హాజరైన ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాజకీయం చేయవద్దని కోరారు. సామాజిక న్యాయం అనేది ఎంతో అవసరమని తెలిపారు. కేంద్రం వెనకబడ్డ జిల్లాల అభివృద్ధి కోసం ధన ధాన్య యోజన పథకం కింద నారాయణపేట ను ఎంపిక చేసి వ్యవసాయ రంగాన్ని ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఎంతో అవసరమని సీఎం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సహకరించాలని కోరారు. విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడితేనే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో సుమారు 35 కేంద్ర పథకాల అమలు జరుగుతుందని వివరించారు. దీపావళి కానుకగా ప్రధాని మోదీ జిఎస్టి స్థాయిని తగ్గించడంతో వ్యవసాయ పనిముట్లు ఇతర వస్తువుల ధరలు తగ్గాయి అన్నారు. ఇది రైతులకు ఎంతో శుభసూచకమని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా



## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి

**సూర్యాపేట,అక్షర కలం :**

శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్ల ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు . మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.



# డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు

## మొబైల్, ఈమెయిల్ రక్షణకు చిట్కాలు.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 25**

డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ... ఇలాంటి అవగాహన సదస్సులు ప్రజల్లో డిజిటల్






బాధ్యతా భావం పెంచి, సైబర్ భద్రతా సంస్కృతిని బలపరుస్తాయని తెలిపారు. సదస్సులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, సైబర్ నిపుణుడు మరియు అడ్వకేట్ రూపేష్ మిత్తల్, హైదరాబాద్ కు చెందిన సూర్యప్రకాశ్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఈమెయిల్ అకౌంట్లు, మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించిన పలు చిట్కాలు, సైబర్ హైజీన్ పాటించే విధానాలు, మరియు మొబైల్ ఫోన్లో భద్రతా సెట్టింగులు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా సదస్సులో పాల్గొన్న వారికి నిపుణులు పాస్వర్డ్ల వినియోగం, టూ–ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, సాఫ్ట్వేర్ అప్ డేట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. మొబైల్ భద్రత కోసం అనవసర అనుమతులు నిలిపివేయడం, ధృవీకరించని యాప్లను ఉపయోగించకపోవడం, ప్రైవసీ సెట్టింగులను సరిగా అమలు చేయడం వంటి సూచనలు చేశారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ రూపేష్ మిత్తల్ సైబర్ భద్రత అవగాహనతో మొదలవుతుందనీ, ప్రతి ఒక్కరూ తమ డేటా ప్రైవసీని కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమం చివరలో ప్రశ్నోత్తర సమావేశం నిర్వహించగా ఇందులో పాల్గొన్నవారు ఈమెయిల్ రక్షణ, మొబైల్ భద్రత, ఆన్లైన్ మోసాలను నివారించే మార్గాలపై ప్రశ్నలు అడిగి నిపుణుల సలహాలు పొందారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ.రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీలు, ఎంపీవోలు, సిడిపివోలు, సూపర్ వైజర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి -అక్టోబర్ -25**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఈవీఎం గోడౌన్ లో ఈవీఎంలు కట్టు దిట్టమైన భద్రత మధ్య ఉన్నాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. శనివారం ఇక్కడి ఈ వీ ఎం గోడౌన్ ను ఆయన పరిశీలించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా గోడౌన్ ను సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను చెక్ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. రామచందర్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు అఖిల ప్రసన్న, రాణి దేవి,సిబ్బంది ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**– నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి....**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 25,**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని ధన్వాడ మండల తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నారాయణ పేట ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పథకాలు సకాలంలో అందుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి, ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావాలి నరహరి, దన్వాడ సింగల్ విండో అధ్యక్షులు వెంకటరామరెడ్డి, మండల నాయకులు నాగేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,పాల్గొన్నారు.

# మాధవరం గ్రామంలో వెదజల్లుతున్న దుర్వాసన.

**– దోమలు ఈగల వల్ల రోగాల బారిన పడుతున్న గ్రామ ప్రజలు.**

**– వాసనకు తిండి తినలేక పోతున్నాం..**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్, 25,**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో పలు కాలనీలో దుర్గంధపు వాసన తో రెండు పూటల తిండి కూడా తినలేక పోతున్నామని మాధవరం గ్రామస్తులు మొగులన్న, చంద్రమ్మ, రాజమ్మలు, తమ ఆవేదనను వ్యక్తపరిచారు. శనివారం గ్రామంలో స్థానిక విలేకరులతో కాలనీవాసులు మాట్లాడుతూ దుర్గంధపు వాసన వెదజల్లుతున్న గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మురుగు నీటితో పాములు, దోమలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కురిస్తే చాలు కట్టుకున్న ఇండ్లలోకి మురుగునీరు చేరుతుందన్నారు. గ్రామంలో డ్రైనేజీలు కూడా సక్రమంగా లేవని వారు ఆరోపించారు. రెండు పూటలా తిండి కూడా తినలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అదికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఉన్న సర్పంచులు కూడా పట్టించుకోలేదు అన్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్లను వేయించాలని మాధవరం గ్రామస్తులు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. లేనియెడల మాధవరం గ్రామస్తుల ఆధ్వర్యంలో మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.



# జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు విజయవంతం.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి– అక్టోబర్ –25

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మిపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ గారు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయీ. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు 18 ఇయర్స్ నిండకముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు. అక్షరాస్యత మరియు చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ మరియు పురుష ఆధికృత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్ మరియు సుధాకర్ (ఏ.ఈ .ఓ), బాను చందర్ (పంచాయత్ సెక్రటరీ ) ప్రజలు పాల్గొన్నారు.



అక్షర కలం
APTELRNI No. 2009/27246

# గో రక్షక్ ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

**– విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ డిమాండ్.**

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 24.**




గోవులను కాపాడటానికి వెళ్లిన ప్రశాంత్ సింగ్ అలియాస్ సోను సింగ్ పై గ్రీహీమ్ గ్యాంగ్ జరపడం అమానుషమని నిందితులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ డిమాండ్ చేసింది శనివారం మరికల్ చౌరస్తాపై విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు కాల్పులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు చివించాయని ఆరోపించారు.... రాష్ట్రంలో గనకల్చర్ తాండవిస్తుందని ప్రభుత్వం అరికట్టకపోతే పరిమాణాలు వివరంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ బజరంగ్దళ్ కార్యకర్తలు కర్రలతో రోడ్డు మీదకు వస్తే ఎలా ఉంటుందని ఊహించుకోవాలన్నారు. ప్రశాంత్ సింగ్ పై తప్పుడు ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బజరంగ్దళ్ గోరక్ష సహ ప్రాముఖ్ కుమ్మరి రాజు, బజరంగ్దళ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి, మరియు మరియు రాజేష్, సీమ శివకుమార్, చెన్నయ్య, శ్రీనివాస్, కుసుర్ రవి, మోహన్ రెడ్డి, మంగలి వేణు, పోలమణి రమేష్, సూరిటి బన్నీ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

## అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఎ ఐ కె ఎం ఎ స్ ) డిమాండ్

**నల్గొండ, అక్షర కలం**

కట్టంగూరు మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో ఐకెపి సెంటర్స్ వద్ద నిలువ ఉంచిన దాన్యాన్ని వెంటనే ప్రభుత్వం





స్పందించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్స్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించని నిర్వాహకులపై చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని అఖిల భారత రైతు– కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టంగూరు మండల వ్యాప్తంగా ఉన్న ఐకెపి సెంటర్స్ ను ఏఐకేఎంఎస్ నాయకత్వం సందర్శించారు.అనంతరం మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే రాజు అంటూ, రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతాంగం నడ్డి విరుస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతు పండించిన పంట పూర్తిగా తడిసి ముద్దయిందని, మొలకలు వచ్చి రైతు అరిగోసుల పడుతున్నాడని వారు తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతు పంట పండిస్తే మద్దతు ధర కల్పించాల్సిన పాలకులు కనీసం పంటకు రక్షణ కల్పించలేకపోతున్నారని దుయ్యబెట్టారు. ఐకెపి సెంటర్ల వద్ద రైతులు పంటలు కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప, పాలకుల చేతలు గడప దాటడం లేదని ఎద్దేవ చేశారు. ఐకెపి సెంటర్స్ లలో దాన్యం తడవకుండా పట్టాలు అందిచాలని డిమాండ్ చేశారు. రైతులు ఉండడానికి వేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఏ ఒక్క ఐకెపి సెంటర్లో నిబంధనలు పాటించడం లేదని, కనీసం టోల్ ఫ్రీ సిస్టం పాటించడం లేదని తెలిపారు. ఈదులూరు, ఇటిపాముల ఐకేపీ లతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న ఐకెపిలలో తప్పుడు తూకాలతో రైతులను మోసం చేస్తున్నారని వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అధికారులు సమీక్ష చేసి వర్షాలతో తడిసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, సన్నాలుకు 500 బోనస్ ను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) బిరెడ్డి సత్తిరెడ్డి, అంబటి వెంకటేశం, కొండి యాదగిరి రెడ్డి, మామిడి ఎల్లయ్య, గజ్జి మల్లయ్య (మాజీ సర్పంచ్), బూరుగు సత్తయ్య, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరంలో 99 యూనిట్ల రక్త సేకరణ....

**– అడిషనల్ ఎస్పీ మహేందర్ అభినందన....**






**మెదక్, అక్టోబర్ 25 (అక్షర కలం):-**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మొత్తం 99 యూనిట్ల రక్తం సేకరించబడింది. ఇందులో 80 యూనిట్ల రక్తం నిలోఫర్ ఆసుపత్రికి, 19 యూనిట్లు మెదక్ బ్లడ్ బ్యాంక్‌కు తరలించబడనున్నాయి. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలకు స్మారకంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం సామాజిక సేవకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిలోఫర్ వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది, మరియు రక్తదాతలను ఆయన అభినందించారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత...

**కొల్చారం,అక్టోబర్ 25 (అక్షర కలం):-**



మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కొల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామ పరిధిలోని ఎడుపాయల టీ–జంక్షన్ వద్ద, అక్రమంగా తరలిస్తున్న 370 పీడీఎస్ బియ్యం సంచులు (ప్రతి సంచి 50 కిలోలు) తీసుకెళు_న్న ఒక డీసీఎం వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనం మరియు బియ్యం సంచులను కుల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలపై ఎల్లప్పుడూ పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డి....

**మెదక్, అక్టోబర్ 25 (అక్షర కలం):-**



టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐగా శ్రీ రాజశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.డీసీ ర్ బీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన మధుసూదన్ గౌడ్ కామారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో టాస్క్ ఫోర్స్ సీఐగా విధులు నిర్వహించిన శ్రీ కృష్ణమూర్తి గారిని డీసీర్ బీ కి బదిలీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి , జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారిని పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆవుల రాజిరెడ్డి సుడిగాలి పర్యటన...



**కొల్చారం, అక్టోబర్ 25(అక్షర కలం):**



మెదక్ జిల్లాలోని కొల్చారం మండలంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. రంగంపేట, రాంపూర్ గ్రామాలకు సంబంధించి పలువురికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. సంగాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. సంగాయిపేట కమ్మరి వెంకటేశం చారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నగనాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డ మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అదే ప్రమాదంలో మరణించిన మంగళి దుర్గ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించారు. అలాగే చిన్నగన్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోరీ జరుగుతున్న విషయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు అవేర్నెస్ చేయడంలో భాగంగా ప్రతి గ్రామము నుండి 100 మంది సంతకాల సేకరణ చేయాలని తలంపుతో ఈరోజు సంగాయిపేట గ్రామము నుండి ప్రచారము మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆగం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, యోహాన్, పాషా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆటను నేర్చుకోవడానికి ఇష్టపడుతున్న బాలికలు

**నల్లగొండ అక్షర కలం**

నల్గొండ జిల్లాలో బాలికలలో క్రికెట్ క్రీడపై ఆసక్తి పెరుగుతుందని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. అమ్మాయిల క్రికెట్ ఆటకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి అవకాశాలు ఉండడం, ఐపీఎల్ లాంటి లీగ్స్ పోటీలను కూడా నిర్వహిస్తుండడం వలన జిల్లాలలో అమ్మాయిల క్రికెట్ క్రీడపై ఆసక్తి పెరిగిందని నిపుణులు చెప్తున్నారు. తల్లిదండ్రులు కూడా బాలికలను క్రికెట్ ఆటలో మంచి నైపుణ్యం సాధించేటందుకై శిక్షణ కొరకు ప్రోత్సహిస్తున్నారని వారు తెలిపారు




# కాలమై కరువు వచ్చే...? -

**– అన్నదాతలను వెంటాడుతున్న అకాల వర్షం....**




**కొల్చారం, అక్టోబర్ 25 (అక్షర కలం):-**

గత నెల రోజుల క్రితం అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు ఎంతో నష్టపోయారు. ఇప్పుడు నోటికి వచ్చిన పంట వరి కోసి ఆరబెట్టి సమయములో అన్నదాతలను అకాల వర్షం వెంటాడుతూనే ఉంది. అయ్యో దేవుడా కాలమై కరవచ్చే అని వివిధ గ్రామాల రైతులు వారి ఆవేదనను వెల్లబోసుకుంటున్నారు. వరి నాట్లు వేసినప్పటినుంచి పగలు రాత్రి అనక పంటలకు మందులు స్పేస్ చేసి ఎంతో కష్టపడ్డ రైతులు పండించి నోటి కాడికి వచ్చిన ముద్ద అకాల వర్షం వెంటాడుతూ ఉంటే అన్నదాతలకు శోకసముద్రమే మిగులుతుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి వర్షాలు పడడంతో అధికారులు స్పందించి కొను గోలు సెంటర్లలో వరి ధాన్యాన్ని వెంటనే తరలించాలని రైతులు కోరుతున్నారు . మెదక్ జిల్లా కొల్చారం మండలం పరిధిలోని వరిగుంతం, చిన్నగనాపూర్ సంగయ్యపేట్, కొల్చారం, సీతారాం తండా, వసురం తండా, పోతంశెట్టిపల్లి, వివిధ గ్రామాలలో వరి కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి సమయానికి అకాల వర్షం వెంటాడుతూనే ఉంది. అయ్యో దేవుడా మాకేనా ఈ కష్టం అంటూ వివిధ గ్రామాల రైతులు ఏం చేయాలో ఆలోచనలో రైతులు అల్లాడుతున్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని వివిధ గ్రామాల రైతులు వాపోతున్నారు.

# చెస్ క్రీడాకారిణి కు ఘన సన్మానం

**నల్లగొండ అక్షర కలం**

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలికల జిల్లాస్థాయి చెస్ క్రీడా పోటీల్లో నల్గొండ ప్రభుత్వ బొట్టుగూడ హైస్కూల్ విద్యార్థిని లుబానా తస్వీర్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి జోనల్ పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడమూర్తురి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడాకారిని ని శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారుఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ వై.శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయులు తీగల శంకరయ్య, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మపాల గిరిబాబు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేటందు కు పాఠశాల ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలియజేశారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955